స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామకృష్ణాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

సమీక్ష

సంపుటి : 78 సంచిక 45 9-11-2007 శుక్రవారం 16 పేజీలు వెల : రూ. 5/-





ఇది శాసనసభా? చేపలమార్కెట్టా?

శాసనసభ, శాసనమండలి సమావేశాలలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల తీరు చూస్తుంటే రోత కల్గుతున్నది. అసహ్యం వేస్తున్నది. రాజకీయాలంటే ఏవగింపు పుడుతున్నది. ముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకులిద్దరూ ఒకరినొకరు బజారు రౌడీల వలె తిట్టుకోవడం, నీ అంతు తేలుస్తా అని సవాళ్లు విసురుకోవడం, నోర్ముయ్ మని గద్దించడం, దెయ్యాలు, భూతాలు అని పేర్లుపెట్టుకొని నిందించుకోవడం చూస్తుంటే వీరా మనపాలకులు, మన ప్రజాప్రతినిధులు అన్న ఆవేదన కల్గుతున్నది. ఇప్పటికే ప్రభుత్వం పట్ల, ప్రతిపక్షం పట్ల ప్రజలలో చులకన భావాలు పెరిగిపోయాయి. ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు, శాసనసభ్యులు బందిపోటు దొంగలవలె రాష్ట్రాన్ని దోచుకొని తింటున్నారన్న అభిప్రాయం బలపడి పోతున్నది. వాటిని నివారించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించవలసిన ప్రతిపక్షపార్టీలు, అసలు సమస్యను ప్రక్కకు తప్పించి, రాజకీయలాభం కోసం మాత్రమే ప్రాకులాడుతున్నాయన్న ఆవేదనతో మదన పడుతున్నారు ప్రజలు. విలువల పతనం పాతాళపు అంచులు తాకుతున్నది. భూములు, గనులు, కాంట్రాక్టు పనులు వంటివాటన్నిటిని దొంగలు దొంగలు ఊళ్లు పంచుకొంటున్నట్లుగా పంచుకొంటున్నారు శాసనసభ్యులు, మంత్రులు. రాజకీయ ఒత్తిడులు, ప్రలోభాలు నిగ్రహించుకోలేని బలహీనస్థితిలో పడిపోయింది అధికారయంత్రాంగం. ఐఎఎస్,ఐపిఎస్ అధికారులు వెన్నెముక లేని వారి వలె ప్రవర్తిస్తున్నారు. ఈ నిరాశావహ వాతావరణంలో, ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల ప్రజలకు విశ్వాసం సడలిపోతున్న హీనస్థితిలో ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత శాసనసభను చాకిరేవుగా, చేపలమార్కెట్‌గా మార్చుచూడడం మరీ దారుణం. శాసనసభ గౌరవం, మర్యాద మంటకలిసి పోతున్నాయి. పెద్దల వేదికగా ఆదర్శప్రాయంగా నడవవలసిన శాసనమండలి కూడా వీధిరౌడీల పోరాటస్థలిగా మారుతున్నది. శాసనమండలి సభ్యులు ఉచ్చనీచాలు మరచిపోయి, ఒకరినొకరు తన్నుకుని, తోసుకొనే స్థాయికి దిగజారి పోయారు. ప్రజల సమస్యలమీద అర్థవంతమైన చర్చలు జరపడం మాని, బజారు మనుషుల వలె బూతులు తిట్టుకొంటున్నారు. పరిస్థితి చాలాహీనంగా ఉంది; ఘోరంగా మారుతున్నది.

ఇటువంటి సమయాలలో సభా గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడవలసిన స్పీకర్, నిస్సహాయుడివలె నీరసపడి పోవడం మరింత విచారించవలసిన విషయం. తన సమక్షంలోనే ముఖ్యమంత్రి ప్రతిపక్షనేతను పట్టుకొని నోరుముయ్యమని గద్దిస్తుంటే, అభ్యంతరం చెప్పలేని, నిలువరించలేని బలహీనస్థితిలో స్పీకర్ పదవిలో కొనసాగడం సురేష్‌రెడ్డికి ఎంతమాత్రం గౌరవం కాదు. ఆయన సంస్కారవంతుడు, మేధావి, మచ్చలేని వాడు, సహనశీలి అనడంలో అతిశయోక్తిలేదు. కానీ ఈ సలక్షణాలు సభ నడిపే తీరులో ఏ మాత్రం వ్యక్తం కావడం లేదు. పాలక, ప్రతిపక్షాలు ఒకరినొకరు తిట్టుకొంటుంటే చూస్తూ తీరకుండి పోతున్నారాయన. ఎవరిని నియంత్రించే సమర్థత చూపలేక పోతున్నారు.

శాసనసభ నడుస్తున్న తీరువల్ల రాష్ట్రం పరువుపోతున్నది. ప్రజల మానమర్యాదలు మంటకలిసి పోతున్నాయి. ఆంధ్రులంటే బజారు మనుషులని, మంచిమర్యాద లేనివారని తతిమా ప్రపంచం గేలిచేసే దౌర్భాగ్యం దాపురిస్తున్నది. నీచం, నికృష్టమైన ఈ ధోరణి కొనసాగడం ఎవరికీ మంచిది కాదు. ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేతలకు తాము ప్రజలకు బాధ్యులమన్న స్పృహ ఏ కొంచెం ఉన్నా; వారిలో మానమర్యాదలు ఏమాత్రం మిగిలి ఉన్నా తమ నీచప్రవర్తనకు ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పడం అవసరం. తప్పు నీదంటే నీదని వాదులాడుకోవడం వల్ల ఉపయోగం లేదు. దొందూ దొందే అన్నట్లు, ఇద్దరూ నేరస్తులని భావిస్తున్నారు ప్రజలు. బాధ్యతాయుతమైన స్థానాలలో ఉన్న వారు ఇట్లా ప్రవర్తిస్తే సమాజంలో ఎటువంటి ధోరణులు ప్రబలుతాయో వారికి ఆలోచన రాకపోవడం దురదృష్టకరం.

చంద్రబాబు సభలకు జనం!

చంద్రబాబు నాయుడు సభలకు జనం ఎందుకు వస్తున్నట్లు? రాష్ట్ర రాజకీయ వాదులందరూ ఇప్పుడీ ప్రశ్నకు సమాధానం కోసం వెతుకులాడుతున్నారు. ఆయన ఇటీవల కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాలలో జరిపిన సభలు అనుకున్నదానికంటే ఎక్కువ విజయవంతమైనాయి. కడప వైఎస్ స్వంత జిల్లా, ఒక ముఖ్యమంత్రిగా ఒక జిల్లా అభివృద్ధికి ఎంత ఎక్కువగా పనిచేయగలరో అంత చేసి చూపించాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. వందలు, వేల కోట్ల రూపాయల విలువ చేసే పథకాలు, ప్రాజెక్టులు చేపట్టడమే కాదు; పించన్లు, ఇల్లు, రుణాలవంటి వ్యక్తిగత ప్రయోజనం కల్గించే కార్యక్రమాలు కూడా అడిగిన వాడికి లేదనకుండా చేశాడు వైఎస్. మొత్తం జిల్లాలో తన ద్వారా ఏదో ఒక ప్రయోజనం పొందని వాడు మిగలకుండా చేశాడనడం అతిశయోక్తి కాదు. కార్యకర్తలు, స్థానిక నేతలు కూడా ఆయన పట్ల మహా సంతోషంగా ఉన్నారు. లక్షలుకాదు, కోట్లలో ఆర్థికలాభాలు చూపించాడు వారికి. రాజశేఖర్‌రెడ్డి సన్నిహితులలో కొందరు రెండుపూటలా తినడానికి తిండికూడా లేనిపరిస్థితి నుంచి, కోట్లకు పడగలెత్తే కుబేరత్వానికి ఎదిగారు. మరొక ప్రక్క తెలుగుదేశం అభిమానం వదలని వారికి రాజకీయ నరకం అంటే ఎట్లా ఉంటుందో అనుభవంలోకి తెస్తున్నారు. గ్రామాలలో వారికి నిలువనీడకూడా లేకుండా చేస్తున్నారు. అయితే వైఎస్‌కు, ఆయన అనుచరులకు సరెండర్ కావడం; లేకుంటే ఊరు వదలి ప్రవాసం వెళ్లిపోవడం తప్ప మరొక ప్రత్యామ్నాయం లేని పరిస్థితులు కన్పిస్తాయి చాలా కడప జిల్లా గ్రామాలలో.

దేనికి సూచనిది?

ఈ నేపథ్యంలో చంద్రబాబు కడప జిల్లాలలో జరిపిన కార్యక్రమాలకు జనం పొర్లబడి రావడం ఎవరికీ అంతుబట్టని వింతగా కన్పిస్తున్నది. మైదుకూరు కూడలిలో జనసందోహాన్ని

కొరవ 14వ పేజీలో





70 ఏళ్ల క్రితం ఈ వారం

జమీన్‌రైతుపై దాడి

డిప్టీ సూపరెంటు పి.మునిలాల్ గారిపై అనుమానమని కంప్లెయింటు.

జమీన్‌రైతు సంపాదకుడు నెల్లూరు వెంకట్రామానాయుడు తనపై దాడి సందర్భంగా అధికార్లకు ఇచ్చిన అర్జీలో ఇట్లు గలదుఃఁ

"నేను 9-11-37 తేదీ ఉదయం ఘుమారు 8 1/2 గంటలకు మాదరస్ హోటల్‌లో కాఫీ తీసుకొని దందువారి వీధిలో వుండే మా ఆఫీసునకు వచ్చుచుంటిని. హిమాలయ ఐస్ ఫ్యాక్టరీ వద్ద ట్రంకురోడ్డులో బాషా అనే మహమ్మదీ

12-11-1937

పేజీలు: 8 వెల: 0-1-0

యుడు వెనుకగుండా వచ్చి, నన్ను పట్టుకొని, తలమీద, మొఖముపైన చడావుతో కొట్టి అనేక మార్లు "నా డబ్బులు నాకివ్వవా" అంటూ దాడి చేశాడు. ఇతని ముఖం నాకు తెలియనే తెలియదు. కొట్టిన తరువాత సారాయి అంగడి యిజారాదారగు దేవరాజులు గ్రామణి ఇంటి వైపున వెళ్లెను. అతను వెళ్లుటను అనేకులు చూచిరి. విచారణ మీదట ఇతను 9వ తేదీ ఉదయం నుండి ముద్దాయి దేవరాజులు గ్రామణి ఇంటివద్ద నుండెనని తెలియుచున్నది. ముద్దాయి దగ్గర బంధు ఒకడు దేవరాజులు గ్రామణి వద్ద నౌకరియని తెలియుచున్నది.

పై సందర్భములను బట్టి ఆలోచించనచో ఈ కుట్ర అంతయు డిప్యూటీ సూపరెంటు పి.మునిలాల్ గారి వల్ల యేర్పాటు చేయబడినదని నాకు అనుమానము కలుగుచున్నది. సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా వుండి మునిలాల్ గారు ట్రాన్స్‌ఫర్ చేయబడిన తర్వాత నెల్లూరులో జూదపు కేసులు పట్టుబడిన 4-6-37వ తేదీ జమీన్‌రైతు పత్రికలో ప్రకటింపబడెను. పై చెప్పబడిన దేవరాజులు, మునిలాల్ గారి పార్టీకి చెందిన వాడు.

పాకిస్తాన్‌లో చీకటి రాజ్యం

పాకిస్తాన్ పుట్టుకలోనే ఏదో లోపం వుంది. ఆ దేశ ప్రజలను ఏదో తెలియని శాపం పట్టి పీడిస్తున్నది. వారి నుదుట సైనిక నియంతృత్వం తప్ప ప్రజాస్వామ్య స్వేచ్ఛ వ్రాసి పెట్టినట్లు లేదు భగవంతుడు. పట్టుమని పదేళ్లు కూడా శాంతితో ప్రతికే యోగం నిర్దేశించినట్లు లేదు. వారిని చూస్తే జాలి కల్గుతున్నది. అయ్యో పాపం అన్పిస్తున్నది.

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ పర్వేజ్ ముషారఫ్ ప్రజాస్వామ్యాన్ని మరొకసారి కాలరాచి పారేశాడు. మరొకసారి దేశాధ్యక్షుడుగా కొనసాగాలన్నది ఆయన కోరిక. అందుకోసం తాను జరిపించిన తూతూ మంత్రం ఎన్నికల పట్ల సుప్రీంకోర్టు అభ్యంతరం చెప్పడం ఆయనకు కలవరం కల్గించింది. తన ఎన్నిక చట్ట విరుద్ధం అంటూ తీర్పు వెలువడనుందన్న అనుమానంతో, రాజ్యాంగాన్ని చెత్తబుట్టలో విసిరి పారేసి, అత్యవసర పరిస్థితి ప్రకటించాడు. పేరు మార్పు తప్ప, మార్షల్ లాకు దానికి పెద్ద తేడా లేదు. ఆ వెంటనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నిర్భందించాడు. టెలిఫోన్లు, టివి ఛానళ్లు పనిచేయకుండా ఉపగ్రహం స్థాయిలోనే ఆటంకం కల్గించాడు. పత్రికలను నిషేధించాడు. ఇదేమని ప్రశ్నిస్తారని సందేహం కల్గిన వారినందరినీ జైళ్లలో కుక్కాడు. దేశమంతా సైనిక పహారా పెట్టాడు. రేపు జనవరిలో జరగవల్సిన సాధారణ ఎన్నికలను కూడా రద్దు చేశాడు. ఒక్క మాటలో చెప్పాలంటే పాకిస్తాన్‌ను సైనిక నియంతృత్వ పిడికిటిలో బిగపట్టాడు.

ఏడేళ్ల క్రితం, 1999లో అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్‌ను బెదరించి, చంపుతానని భయపెట్టి దేశం నుంచి తరిమివేసిన రోజు నుంచే పరిమిత స్థాయిలో సైనిక నియంతృత్వాన్ని నడిపిస్తున్నాడు. తన అధికారానికి ప్రమాదమన్న అనుమానంతో మరొక ప్రధాని బెనజీర్ బుట్టోను కూడా దౌర్జన్యపూరితంగా ఇంగ్లాండ్ దేశానికి ప్రవాసం పంపేశాడు. అదే సమయంలో ఆఫ్ఘనిస్తాన్‌పై దండెత్తిన అమెరికాకు, పాకిస్తాన్ అవసరం వచ్చింది. దానితో ముషారఫ్‌కు ఆశ్రయం కల్పించారు. పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం ఎన్ని నిర్భందాలకు గురైనా, అంతర్జాతీయ సమాజం ప్రశ్నించకుండా కాపాడుతూ వచ్చారింత కాలం. ఈ పరిణామాలు పాకిస్తాన్ ప్రజలలో తీవ్ర అసంతృప్తి రేకెత్తించాయి. ఇస్లాం మతం మీద దాడులు జరుపుతున్న అమెరికాకు ఇస్లాం మత విశ్వాసాల పునాది మీద నిర్మితమైన పాకిస్తాన్ మద్దతు పలకడం ఆ దేశ ప్రజలకు ఎంత మాత్రం రుచించలేదు. ప్రజలతో నిమిత్తం లేకుండా ముషారఫ్ ఏళ్ల తరబడి అధికారాన్ని హస్తగతం చేసుకోవడంపై కూడా ప్రజలలో తీవ్ర అసంతృప్తి వుంది. ఆ దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇఫ్తికర్ మొహమ్మద్ చౌదరి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తూ ముషారఫ్ మీద తిరుగుబాటు ప్రకటించాడు. దాన్ని సహించలేక ఇఫ్తికర్‌ను పదవి నుంచి తొలగిస్తే, దేశ వ్యాప్తంగా న్యాయవాదులు ఉధృత స్థాయిలో ఆందోళన జరిపి, ఇఫ్తికర్‌ను మళ్లీ ప్రధాన న్యాయమూర్తిగా నియమించక తప్పని పరిస్థితి కల్పించారు. తన అభీష్టానికి వ్యతిరేకంగా పదవిలోకి వచ్చినందువల్లనే ఇఫ్తికర్ తన అధ్యక్ష ఎన్నికను రద్దు చేయబోతున్నాడని ముషారఫ్‌కు సందేహం కల్గింది. దాని పర్యవసానమే అత్యవసర పరిస్థితి ప్రకటన.

అమెరికా తలచుకొంటే, ముషారఫ్‌ను నియంత్రించడం పెద్ద పని కాదు. అయితే ముషారఫ్ పట్ల వారికి చాలా సానుభూతి వుంది; అవసరం కూడా వుంది. ఆయన మద్దతు లేకుండా ఆఫ్ఘన్, పాక్ సరిహద్దులలో తలదాచుకున్నాడని భావిస్తున్న బిన్‌లాడెన్ వేట కొనసాగించడం అసాధ్యం. పాక్ కాదు అంటే, ఆఫ్ఘనిస్తాన్ దాడుల కోసం పడిన శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరౌతుంది. అందువల్లనే అమెరికా ముషారఫ్ విషయంలో మౌనం వహించక తప్పడం లేదు.

అయితే పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం హతమై, సైనిక నియంతృత్వం కొనసాగడం భారతదేశంతో సహా ప్రపంచం శాంతికి ఎంత మాత్రం క్షేమం కాదు. అణుబాంబు సామర్థ్యం కల్గిన పాకిస్తాన్ సైనిక నియంతల పిడికిట్లో చిక్కడం మహా ప్రమాదకరం. ప్రపంచ దేశాలన్నీ ఏకమై, ముషారఫ్ మెడలు వంచి అయినా అక్కడ ప్రజాస్వామిక వ్యవస్థను ప్రతిష్టించి తీరాలి. అది ఎంత త్వరగా జరిగితే అంత మేలు. మరొకప్రక్క పాకిస్తాన్ ప్రజలు కూడా సైనిక నియంతృత్వాలతో విసిగిపోయి వున్నారు. ముషారఫ్ దుస్సాహసాన్ని మౌనంగా భరించే ఓపిక వారిలో లేదు. ఆయన ఎంత నిర్భందం అమలు చేసినా, ఎందరిని జైళ్లలో కుక్కినా, ఎన్ని తుపాకులతో కాల్పులు జరిపినా తిరుగుబాటు చేయకుండా ఆగే సూచన ప్రజల పోకడలో కన్పించడం లేదు. ప్రజాగ్రహ అగ్ని గుండంలో ఒక సమిధ వలె ముషారఫ్ మాడి పోవడం తథ్యం. ఆ మంచి రోజు త్వరలో రావాలని కోరుకుందాం.

50 ఏళ్ల క్రితం ఈ వారం

కాళంగి ప్రవాహంలో 50మంది దుర్మరణం

1వ తేదీ నుండి 3వ తేదీ సాయంకాలం వరకు నెల్లూరులో 12మడుగుల వర్షం కురిసి గూడూరు, వాయుడుపేట, సూళ్లూరుపేట ప్రాంతాల్లో వెల్లువలు ఎక్కువై రైల్వేలైను, ట్రంకురోడ్డు గండ్లు పడి రైలు - బస్సు రాకపోకలు 4వ తేదీ మధ్యాహ్నం నుండి స్తంభించిపోయినవి. 4వ తేదీ మద్రాసు చేరవలసిన జనత, గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లు అటూఇటూ పోవుటకు వీలులేక దొరవారిసత్రం, సూళ్లూరుపేట స్టేషన్లలో చిక్కుకొని పోయినవి. అందులోని ప్రయాణీకులు ఆహారం గూడా లేకుండా కాలం గడపవలసి వచ్చింది.

8-11-1957

పేజీలు: 12 వెల: 12నయాపైసలు

సూళ్లూరుపేట పరిసర గ్రామాలలో ప్రవాహాల వలన యిళ్లు వాకిళ్లు వదలి సూళ్లూరుపేట టవున్‌కు రావడంలో, కాళంగి దాటుతూ ఘుమారు 50మంది ప్రవాహంలో కొట్టుకొని పోయారు. వారి శవాల జాడ యింతవరకు తెలియలేదు. అధికారులు విచారణ సాగిస్తున్నారు.

29ఏండ్లు తల్లి గర్భంలో జన్మించని శిశువు

52 సంవత్సరాల ఆఫ్రికా మహిళ జి.వాకర్ అను ఆమె జన్మించని శిశువు యొక్క ఎముకల శరీరమును, 29 సంవత్సరాల కాలం గర్భధారణ జేసి వుండినదట. 1928 సంవత్సరం నుండి ఆమెను డాక్టర్లు పరీక్షించి, ఆపరేషన్ జేయడం ప్రమాదకరమన్నారట. కాని అది శిశువు యొక్క ఎముకల శరీరమని తేలిన తర్వాత ఆపరేషన్ సాధ్యమని డాక్టర్లు కనుగొన్నారు. ఎక్స్‌రేలు తీశారు. జనన కాలానికి ముందే ఆ శిశువు మరణించి యుండవచ్చని డాక్టర్లు అభిప్రాయపడ్డారు.

ఎస్పీ.. ఈ సమస్యలపై దృష్టి నిలపాలి!

నెల్లూరులో తిష్టవేసివున్న పలు సమస్యల పరిష్కారానికి కొత్త ఎస్పీ మల్లారెడ్డి నడుం బిగించాలి. జిల్లాలో మావోయిస్టులు సృష్టించిన సమస్యలు తాత్కాలికమే. అంతకు మించి దొంగతనాలు విచ్చల విడిగా జరుగుతున్నాయి. రౌడీయిజం, ఈవ్ టీజింగ్, వైట్ కాలర్ నేరాలు, వ్యభిచారాన్ని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. నగరంలో ట్రాఫిక్ సమస్యగుది బండగా మారింది. రోడ్డుపై వాహనాలు వెళ్లడం ఇబ్బందిగా వుంటే; కొత్తగా కట్టిన ఐల్యాండ్లు సమస్యను మరింత జఠిలం చేస్తున్నాయి. పాత ఎస్పీలు, నగర ప్రజలతో ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశాలు నిర్వహించేవారు. ఇప్పుడవి లేవు. తీరప్రాంత మత్స్యకార గ్రామాల్లో గలాటాలు లేకుండా చేసేందుకు ఎస్పీ గారు ఓ 'కార్యాచరణ రూపొందించుకొంటే బాగుంటుంది. తెల్ల వార్లు తెరచివుండే బ్రాండీ షాపులు, బార్లపై ఎస్పీ కన్నేర చేయాలి.

వాస్తు రామచంద్ర నెల్లూరు

ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు

ఇటీవల రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలకు తోడు ఎవరు ఏ డిమాండ్‌లు సాధించుకోవాలన్నా ధర్నాలు, రాస్తారోకో, రైలు రోకోలు చేసి ప్రజా సీకాన్ని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలియజేయడానికి ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ వీటివల్ల కలుగుతున్న అనర్థాలను కూడా నిర్వాహకులు అర్థం చేసుకొంటే మంచిది. నిరసన, ధర్నాలకు నగరంలో ఏదైనా ప్రాంతాన్ని ప్రత్యేకిస్తే ఎవరికీ ఎటువంటి అభ్యంతరాలు వుండవు.

డాక్టర్ కె.పెంచలయ్య కొదవలూరు

జ్యోతిష్కులకు తగదు

నెల్లూరు నగరంలో మంచి జ్యోతిష్కులుగా పేరుపొందిన వారు కొందరున్నారు. వారు ఆ శాస్త్రం వరకు కట్టుబడి వుండి, వారిని ఆశ్రయించిన ప్రజల ఆర్థిక స్థితిగతులను అనుసరించి ఫీజు తీసుకొని వృత్తి ధర్మాన్ని ఆచరణలో పెట్టి శాస్త్ర గౌరవాన్ని కాపాడడం సమంజసం. కానీ కొందరు వాస్తు దోష నివారణ యంత్రాలు, నరఘోష నివారణ యంత్రాలు, ధనప్రాప్తి యంత్రాలు 21 దినాలు పూజలో వుంచి ఇస్తామని వాకిట్లో పెద్ద బోర్డులు తగిలించుకొని వున్నారు. వీరి అనైతిక దోపిడీని చూస్తూ సమాజం ఎంత వరకు సహించాలి?

ఎ.శ్రీరాములు నెల్లూరు

జనవాణి

రక్షించలేని ప్రభుత్వాలెందుకు?

స్వాతంత్ర్యం వచ్చి 60ఏళ్లయినా విపత్తులను ఎదుర్కొనే సత్తా మన ప్రభుత్వాలకు అబ్బక పోవడం బాధాకరం. ప్రతి యేడాది అక్టోబర్, నవంబరు నెలల్లో నెల్లూరు జిల్లాలో తుఫానులు, భారీవర్షాలు ఖాయం. వీటిని ఎదుర్కోను జిల్లా అధికారయంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సర్వసన్నద్ధంగా వుండాలి. మామిడి కాల్వలో బస్సు చిక్కుకొని ఏడు గంటల సేపు ప్రయాణీకులు ఆర్తనాదాలు పెడితే స్పందించిన వారే లేరు. నావికాదళ హెలికాప్టర్లు తెప్పించను సత్తాలేని నాయకులు వుండి ఏం ప్రయోజనం? కలెక్టర్, మంత్రి లేకుంటే పాలనా యంత్రాంగం పని చేయదా? అన్ని వ్యవస్థలు అభివృద్ధి చెందాక కూడా జిల్లాలోని వాగులు వంకల్లో పడి 18 మంది ప్రాణాలు పోగొట్టుకోవడం బాధాకరం. ఇక ముందైనా అధికార యంత్రాంగం జరిగిన ఉపద్రవం నుంచి గుణపాఠం నేర్చుకోవాలి.

నలుబోలు పద్మజ చెన్నై

సత్యసాయిని విమర్శించ వద్దు!

పుట్టపర్తి సత్యసాయిబాబా మహిమాన్వితుడు. నడిచే దైవం. ఆయన్ను విమర్శించే వాళ్ల లక్షలాది మందికి ఉచితంగా మంచినీటి సరఫరా చేయగలరా? విశ్వ విద్యాలయాలు స్థాపించి ఉచితంగా విద్యను అందివ్వగలరా? సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టి ప్రాణం పోసే వైద్యాన్ని అందుబాటులోకి తేగలరా? సత్యసాయిబాబా విషయంలో తరచూ మీడియా అతిగా స్పందిస్తూ ఆయన భక్తుల మనసు నొప్పిస్తుంది.

కె. సుజాత కావలి

నెల్లూరు ముచ్చట్లు

61మంది మృతి

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా వచ్చిన వరదలు, చలికి 61మంది ప్రాణాలు కోల్పోయారు. వాగులు, వంకలు దాటుతూ 18మంది చనిపోయారని ప్రభుత్వ అధికారులు ధృవీకరించారు. మిగిలిన వారంతా ముసలీ, ముతకా. అల్లూరు, బోగోలు, కావలి, జలదంకి, గూడూరు మండలాల్లో భారీవర్షాలు, చలి పలువురిని పొట్టన పెట్టుకొంది. వీరిలో అందరికీ ప్రభుత్వం సహాయం చేయకపోయినా కనీసం కుటుంబ పోషకుడ్ని కోల్పోయిన వారినైనా ఆదుకోవాల్సి వుంది.

వరద నిధులు దాచిపెట్టారా?

నెల్లూరు జిల్లాలో వరద సహాయం కోసం కేంద్రప్రభుత్వం 65కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందని; అయితే జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా అధికారులు ఆ విషయాన్ని రహస్యంగా దాచిపెట్టడంతోపాటు, ఖర్చుకూడా పెట్టకుండా నిలిపిపెట్టారని వదంతిగా ఉంది. తక్షణ సహాయం కోసం ఈ నిధులను వెచ్చించవలసి ఉంటుంది. ఇల్లుకూలిపోయిన వారికి, పంటలు నష్టపోయిన వారికి, మగ్గాలు మునిగిపోయిన చేనేతకారులకు, ఇతరత్రా వర్గాలకు ఈ నిధులలో సహాయం చేయాలి. అయితే నిధులు వచ్చి మూడు రోజులు గడుస్తున్నా, వాటిని వ్యయం చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారన్నది ప్రశ్న. జనం అలజడి తగ్గిన తర్వాత చెరువులు, కాలువల మరమ్మత్తు పేరిట ఎస్టిమేషన్లు తయారు చేయించి, నామినేషన్ పద్ధతిలో ఎమ్మెల్యేలకు పంచి పెట్టడం కోసమే ఈ దాపరికమని చెప్తున్నారు. అదే నిజమైతే, అంతకంటే దారుణం వేరొకటి ఉండదు. ఇప్పటికే ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు నామినేషన్ పనుల కోసం అర్రులు చాస్తున్నట్లు జనంలో అలజడిగా ఉంది. ఆ వదంతులు నిజమే, తమ సహాయం కోసం వచ్చిన సొమ్మును అధికారులు, రాజకీయవాదులు కలిసి స్వాహా చేస్తున్నారని జనానికి తెలిస్తే, ఒక్క కాంగ్రెస్ వాదికూడా జనం వద్దకు వెళ్లలేరు. చెప్పులు, చీపురు కట్టలతో కొడతారు జనం. కలెక్టర్ గారు, ఇప్పటికే మీపైన చంద్రబాబుతో సహా ప్రతిపక్షాలన్నీ నిందలు వేస్తున్నాయి. మీ నిజాయితీని ఎవరూ శంకించలేరన్న మాట వాస్తవమే. కానీ మీ మెతకతనం వల్ల పేదల సొమ్ము దోపిడీ అయ్యే అవకాశం ఏర్పడకుండా నివారించడం మీ కనీస బాధ్యత. మంత్రులు, వారి తాబేదార్ల ఒత్తిడికి లొంగకుండా కఠినంగా వ్యవహరించడం మీధర్మం. ఆ విషయంలో ఏమాత్రం రాజీపడినా, అకారణంగా జనం శాపనార్థాలకు గురౌతారు, జాగ్రత్త.

ట్రాఫిక్ సిఐని నియమించండి

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సిఐ పోస్టు గత ఆరునెలలుగా ఖాళీగా వుంది. పాత ట్రాఫిక్ ఆర్ఐ సుబ్బరాజు లంచం తీసుకొంటూ ఎసిబికి చిక్కాడు. ఆయన్ను సస్పెండ్ చేసింది మొదలు కొత్త సిఐ నియామకానికి చర్యలు తీసుకోలేదు. నగరంలో దరిదాపులు 200 మంది ట్రాఫిక్ పోలీసులు, ఆరు మంది ఎస్ఐలు పనిచేస్తున్నారు. వీరిని నియంత్రించే వారు లేకపోవడంతో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించని వాహన చోదకుల నుంచి వసూలు చేస్తున్న జరిమానాలు జేబుల్లో వేసుకొంటున్నారు. జొన్నవాడ నుంచి చెన్నైకు తరలివెళ్తున్న ఇసుక లారీల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారు. రోడ్డు మార్జిన్‌లో వ్యాపారాలు చేసుకొనే వారిని, చివరికి రోడ్డుపై నిలబడి పూలు అమ్ముకొనే వారి వద్దకూడా దినసరి మామూళ్లు వసూలు చేస్తున్నారు.

ఎక్సైజ్ ఎస్పీ బదలీ

నెల్లూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నారాయణ రెడ్డిని ఒంగోలుకు బదలీ చేశారు. సంపాదించింది చాలు తిరుమల కొండపై డిప్యూటేషన్ వేస్తే స్వామి సేవలో పునీతుడవుతానని నారాయణ రెడ్డి వున్నతాధికారులకు విన్నవించుకొన్నా ఫలితం దక్కలేదు.

డిగ్రీ పరీక్ష వ్రాసిన ఖైదీలు

నెల్లూరు సెంట్రల్ జైలులో జీవితఖైదు శిక్షనుభవిస్తున్న పదిమంది ఖైదీలు డిగ్రీ పరీక్షలు వ్రాయను పంసిద్ధమయ్యారు. దీంతో వీరందరినీ పరీక్ష వ్రాసేందుకు 6వ తేదీ రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

కలెక్టరేట్‌లో రాజకీయ విమర్శలా?

సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 4వ తేదీ నెల్లూరు కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడిని తిట్టడాన్ని మాజీ సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆక్షేపించారు. 7వ తేదీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కలెక్టరేట్‌లో ప్రభుత్వ కార్యకలాపాలు తెలియజేసే సమావేశాలు ఏర్పాటు చేయవచ్చు. రాజకీయ విమర్శలకు వేటిక చేసుకోవడమేమిటన్నారు? ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వుం డడాన్ని చంద్రమోహన్‌రెడ్డి తప్పువట్టారు. ఆయనేమన్నా కాంగ్రెస్ పార్టీలో చేరారా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. వరద సహాయక చర్యల్లో అధికారులు విఫలం చెందారని ప్రశ్నించడం తప్పా? ముఖ్యమంత్రి ఆదేశిస్తే గాని విహారయాత్ర మానుకొని రామనారాయణరెడ్డి నెల్లూరుకు రాలేదని చంద్ర మోహన్ రెడ్డి విమర్శించారు.

చెరువులకు 8కోట్లు!

భారీవర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న చెరువులు, కాల్వల మరమ్మత్తులకు తక్షణం ఐదు కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నట్లు భారీనీటి పారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చెప్పారు. 2, 3 తేదీల్లో జిల్లాలో పర్యటించిన లక్ష్మయ్య, 3వ తేదీ సమాచార మంత్రి రామనారాయణరెడ్డి ఇంట్లో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో మొత్తం మీద 514 చెరువులు దెబ్బతిన్నాయి. సోమశిల ఉత్తర, దక్షిణ కాల్వలతో పాటు కావలి కెనాల్ మరమ్మత్తులకు ప్రత్యేకంగా మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశాం. అప్రైస్డ్, దిక్కి పట్టా భూములను సాగుచేస్తూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తే జిల్లాలో వరద ముంపు గ్రామాల సమస్య పరిష్కారమవుతుందని, దీనికి 180కోట్ల రూపాయలు అవసరమవుతాయని సీటి పారుదల శాఖాధికారులు ప్రతిపాదనలు తయారు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానందరెడ్డి, విష్ణు, పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఐడీ ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

రంగడి గుడిలో ఉచిత ప్రసాద పథకం

నెల్లూరు రంగనాయకుల స్వామి దేవస్థానంలో కొత్తగా ఉచిత నిత్య ప్రసాద పథకాన్ని ప్రవేశపెట్టాలని పాలక మండలి ఛైర్మన్ ప్రతి కమీందరాలు, ధర్మకర్తలు నిర్ణయించారు. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద పథకం ద్వారా ప్రసాదాన్ని పంపిణీ చేయిస్తారు. 10,116, 5116 రూపాయలు అంతకంటే ఎక్కువ విరాళంగా ఇచ్చిన దాతలు ఏడాదిలో తాము కోరిన రోజు వారి గోత్ర నామాలతో పూజచేసి, భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. భక్తులిచ్చే విరాళాలను బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వచ్చే వడ్డీతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై
సవరకు రూ.400 తగ్గింపు
గ్రాముకు రూ.50 తగ్గింపు
డైమండ్స్‌పై 7% తగ్గింపు
గోల్డ్ ప్యాలెస్
మండపాలవీధి, నెల్లూరు.
"త్వరలో ప్రారంభం"
నెల్లూరులో దక్షిణాంధ్రలోనే
మరొక అతిపెద్ద గోల్డ్ షాపింగ్ మాల్
★ జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్ ★

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-6527494
27/11/1149, గౌడ హాస్టల్ దగ్గర,
బాలాజీనగర్, నెల్లూరు-2.
e-mail: svsmarriagelinks@yahoo.com

శ్రీ వెంకటరమణ ఆర్కేడ
బహుమతులండోయ్ బహుమతులు
స్క్రాచ్-ఎ-కార్డ్, విన్-ఎ-ఫ్రైజ్
3,60,000 విలువ చేసే 6,000 బహుమతులు
స్క్రాచ్ కూపన్ల రూపంలో మీకొరకై ఎదురు చూస్తున్నాయి.
50% ఎక్సేంజ్ ఆఫర్‌లో
Premier, SOUSAKHYA, Pigeon, PHILIPS, Panasonic

సాయినాథన్ & సాయి ఏజెన్సీస్ జంట షోరూమ్స్‌లో
దీపావళి సంబరాల సేల్
L.G. SONY SAMSUNG PANASONIC BPL SANYO TCL
ఎలక్ట్రానిక్స్ మహా మేళా ★ ఎగ్జిబిషన్ కమ్ సేల్
SANSUI HYUNDAI ELECTROLUX PHILIPS WHIRLPOOL KELVINATOR VIDEOCON IGO
కంపెనీల డైరక్ట్ సేల్ - అత్యంత తగ్గింపు ధరలకే అమ్మకం
ప్రతి కొనుగోలుపై ఉచిత బహుమతి (స్క్రాచ్ కార్డ్)
L.C.D మైక్రోఓవన్ : D.V.D ప్లేయర్: బ్యాగ్: జ్యూయల్ బాక్స్: వాటర్ గ్లాస్ సెట్
అన్నికంపెనీల L.C.D., T.V. లపై అత్యంత తగ్గింపు ధరలు
14" కలర్ T.V రూ. 3690/- నుంచి
FLAT కలర్ T.V 21" రూ. 6100/- నుంచి
LCD కలర్ T.V రూ. 19000/- నుంచి
0% ఫైనాన్స్ సదుపాయం
ఫ్రీ డెమో
ఎక్సేంజ్ ఆఫర్
1-6 సం॥ కంపెనీల వారంటీ
తగ్గింపు ధరలు + ఉచిత బహుమతులు
* నిబంధనలు వర్తిస్తాయి
సాయినాథన్ & కంపెనీ | సాయి ఏజన్సీస్
ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్ : 2325078 | ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్ : 2335678

వాటు కొనబడును
అపోలో, ఆదిత్య ర్యారకామాయి, బాలాజీనగర్, పార్థసారథి, జిఎల్ నారాయణ, తల్పగిరి, ప్రకాంతి, రామకృష్ణ, లక్ష్మీ లే అవుట్లలో మరియు నెల్లూరులోని అన్ని లే అవుట్లలో ప్లాట్లు కొనబడును
ఫోన్: 94412 42452, 93471 10642

M.A (Education) M.Ed.,
MBA (1yr/2yr), MS (IT) (1yr/2yr), MCA (2yr/3yr) M.Phil, P.hd., M.Sc., (All subjects), MLIS, MCJ, M.Com., M.A., BCA, BBA, BBM, BHM, B.Sc., (All Subjects), B.Li.Sc, BLT
ఎట్టి విద్యార్హత లేకుండా...
B.A., B.Com., B.Com (Computers), M.A (All Subjects)
Contact : VIMS
Pogathota, NELLORE. Cell : 9440425263, 9246422347

అతిథి గృహము బాడుగకు
సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో సరోజినిదేవి రోడ్‌లో అన్ని సదుపాయాలతో కూడిన అతిథి గృహము బాడుగకు యివ్వబడును. వివరములకు సంప్రదించండి.
Mobile
92462 05177
92462 05175

గ్రామీణ గురుకుల విద్యాలయాలతో

విద్య సామాన్యులకు మరింత దూరం!

పేదలకు విద్యను దూరం చేసే కుట్ర


పేదలకు విద్యను దూరంచేసే కుట్రలో భాగమే ప్రభుత్వం రూరల్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూళ్లను స్థాపించాలన్న యోచన. లక్షా 27వేల మందికి నాణ్యమైన విద్యకోసం 300కోట్లు ఖర్చుపెట్టి గ్రామీణ గురుకులాలు నెలకొల్పితే మిగిలిన 89 లక్షల మంది విద్యార్థులకు ఏం ఖర్చు పెడతారు? వీరిలో ఎక్కువ మంది దళితులే. వారి పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం గత 60 సంవత్సరాల విద్యా రంగంలో భిన్నమైంది. గతంలో ప్రభు



త్వం అందరికి మంచి విద్యను అందించేందుకు ప్రయత్నం చేస్తే, ఇప్పుడు ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు విధాన నిర్ణయం చేస్తుంది. ఒక వైపు గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, మరో వైపు రూరల్ రెసిడెన్షియల్ స్కూళ్లను స్థాపించడం హాస్యాస్పదం. మేధావులతో, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా విధాన పత్రం లేకుండా 69 సంస్థలతో ఒప్పందం చేసుకోవడం ఏం ప్రజాస్వామికం. శాసన మండలి సమావేశాల్లో దీనిని గట్టిగా వ్యతిరేకిస్తాం.

వి.బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ.

దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో అత్యధిక పాఠశాలలున్నప్పటికీ విద్యా పరంగా చూస్తే మాత్రం 17వ స్థానంలో వుంది. పాలకులు, అధికారులు విద్యా అభివృద్ధికి చర్యలు, కొత్త పథకాలు ప్రవేశ పెడుతున్నామని చెబుతున్నా ఇప్పటికీ విద్యా వ్యవస్థ పటిష్టంగా లేకపోవడం ప్రభుత్వాలు విద్యపై ఏమాత్రం శ్రద్ధ చూపిస్తున్నాయో అవగతమవుతుంది. అరవై ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా గ్రామాలలో మంచి విద్యా వ్యవస్థను నెలకొల్పలేక పోవడం విచారకరం. దీనికికారణం చిత్తశుద్ధి లేని ప్రణాళికలే అన్నది సుస్పష్టం. ప్రపంచంలోని పలు దేశాలు విద్యకు మొదటి ప్రాధాన్యమిచ్చి బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయిస్తుంటే మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో విద్యాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుంది. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామస్థాయి నుంచి విద్యను ప్రతి ఒక్కరికి అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలు ఆ బాధ్యత నుండి తప్పుకొంటున్నాయి. ముఖ్యంగా ప్రాథమిక విద్య బాధ్యతల నుండి పూర్తిగా తప్పుకొనేందుకు చాప కింద నీరులా వ్యవహరిస్తున్నారని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. దేశంలో మరెక్కడా లేనట్లు ఆంధ్రరాష్ట్రంలో ప్రైవేట్ విద్యారంగంలో



ఈ పిల్లల భవిష్యత్తు ఏమిటి?


చదువుకొనే విద్యార్థుల సంఖ్యలో 37 శాతం వరకుంది. ఈ రేటు వేగంగా పెరుగుతుంది. క్రమంగా ఈ విద్యారంగాన్ని కార్పొరేట్ వ్యవస్థ కబళిస్తుంది. సామాన్యులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాలయాల్లో ఫీజులను భరించే స్థితిలో లేరు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటన వినేందుకు బాగానే వున్నా ప్రైవేట్ భాగస్వామ్యంతో వీటిని ఏర్పాటు చేయాలని భావించడమే ఆందోళనకు గురిచేసే అంశం. ముందు వెనుక ఆలోచించకుండా నియోజకవర్గానికి ఒక గ్రామీణ గురుకుల విద్యాలయం ప్రారంభించాలనుకోవడం, దీనికోసం కార్పొరేట్ సంస్థలకు ముప్పై నుంచి యాభై ఎకరాల భూమిని 99 సంవత్సరాల లీజుకు ఇవ్వాలనుకోవడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు స్పందిస్తున్నారు. గురుకుల విద్యాలయాల్లో చేరే 1200 మంది పిల్లల్లో 900 మందికి ఒక్కొక్కరికి 23,167 రూపాయలు ఫీజుగా ప్రభుత్వం చెల్లిస్తుంది. మిగిలిన 300 మందిని మేనేజ్‌మెంట్ కోటా కింద చేర్చుకొనేందుకు ఉత్తర్వులిచ్చింది. వీటి ఏర్పాటుకు కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి. గుణాత్మక విద్యను గ్రామ ప్రాంతాల వారికి అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తున్నా కార్పొరేట్ సంస్థలు భూముల విలువ ఎక్కువగా వున్నచోట వీటిని నెలకొల్పేందుకు ముందుకు రావడం పట్ల ఆ స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్న ప్రయత్నం తప్ప విద్య పట్ల, విద్యార్థుల పట్ల ప్రేమలేదన్నది తేటతెల్లం అవుతున్నది. రాష్ట్ర రాజధాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ఖరీదైన భూమిని దక్కించుకొనేందుకు కార్పొరేట్ విద్యా సంస్థలు గ్రామీణ గురుకులాల ముసుగులో ప్రయత్నిస్తున్నాయని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వివిధ ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తల అభిప్రాయాలు దిగువనిస్తున్నాం.

భూములను పొందే పన్నాగం!




ఇంటర్మీడియట్, డిగ్రీ విద్య ఇప్పటికే ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల చేతుల్లోకి పోయింది. పాఠశాల విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు జరుగుతున్న కుట్రలో భాగమే ఈ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పడుతున్న రూరల్ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూళ్లు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల డబ్బు వృధా కావడం, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు ఖరీదైన భూమిని అప్పగించడం తప్ప మరేమీ లేదు. వున్న పాఠశాలలను బలోపేతం చేసి అందరికి చక్కని విద్యను అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా ప్రైవేట్ విద్యా సంస్థలకు పెత్తనం, విలువైన భూములను ఇచ్చి, రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్వహించాల్సిన అవసరం ఏమి వచ్చింది? ఎవరితోనూ సంప్రదించకుండా ఏక పక్షంగా నిర్ణయం తీసుకోవడంలో ఆంతర్యమేమిటి? గ్రామీణ గురుకులాల ఏర్పాటు అంటున్న ఈ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వెనుకబడి వుండే ప్రాంతాలైన ఉదయగిరి, పొదలకూరు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు మాత్రం ముందుకు రావడం లేదు. ఎక్కడ భూములకు విపరీతమైన ధరలు పలుకుతున్నాయో అక్కడ పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ గురుకులాల ఏర్పాటు వల్ల పేద విద్యార్థులు నష్టపోతారు. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాం.

దాచూరి రామిరెడ్డి, ఎమ్మెల్సీ.







వరద బాధితులను

పీక్కుతింటున్న 'అధికార' రాబందులు!

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జనజీవనం స్తంభించి పోయింది. తీరప్రాంత మండలాలతో పాటు మెట్ట ప్రాంతాలలో కూడా భారీ వర్షాల ప్రభావం బాగా కనిపించింది.

వాయుగుండానికి పదిరోజుల ముందు నుంచి జిల్లాలో భారీవర్షాలు కురుస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం స్పందించలేదు. దీని ఫలితంగా చెరువులు, వాగులకు గండ్లువడి గ్రామాలు నీట మునిగాయి. 18మంది ప్రాణాలు కోల్పోయారు. అంతా అయిపోయిన తర్వాత జిల్లా యంత్రాంగం స్పందించి సహాయక చర్యలకు శ్రీకారం చుట్టింది.

కానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ పట్టించుకోలేదు.

ముందుగా భారీవర్షం, తుఫాన్ సంభవిస్తే ముంపుకు గురయ్యే గ్రామాలను గుర్తించి అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తారు. అదే విధంగా గండ్లువడే చెరువులు, వాగులను గుర్తించి ఇసుక బస్తాలను సిద్ధం చేసుకొంటారు.

ప్రతి సంవత్సరం మే, అక్టోబర్, నవంబర్ నెలలో భారీవర్షాలు, తుఫాన్‌లు వచ్చే అవకాశం వుంటుంది. మే నెలలో తుఫాన్ వచ్చిన సందర్భాలు గతంలో అనేకం వున్నాయి. తుఫాన్, భారీవర్షాలను ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా వుండాలంటూ తరచూ సమావేశాలు నిర్వహించే జిల్లా అధికారులు ఈసారి సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం, తగిన హెచ్చరికలు జారీ చేయకుండా పెద్ద తప్పిదం చేశారు.

ప్రకృతి వైపరీత్యాలను ఆపడం ఎవరికీ సాధ్యం కాకపోయినా ప్రమాదాల బారి నుంచి రక్షించుకొనే అవకాశం వుంటుంది. అటువంటి అవకాశం వున్నా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సెలవుల్లోకి వెళ్లడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

దీంతో కిందిస్థాయి అధికారులు కూడా ఏంచేయలేని పరిస్థితి ఏర్పడింది. నాయుడుపేట సమీపంలోని మామిడికాలువలో ఒక ప్రయివేటు బస్సులో నలుగురు ప్రయాణీకులు చిక్కుకొని బయటకు రాలేక పోయారు. ఈ విషయాన్ని అధికారులకు తెలియజేసేప్పటికి వారిని కాపాడేందుకు ఒక్కరు కూడా ప్రయత్నించలేదు.

రావూరు, చిట్వేల్ మధ్య వాగులో 24 గంటల పాటు బస్సు టాపుపైన వుండి అధికారులు వచ్చి రక్షిస్తారని ఎదురు చూసిన వారు చివరకు బస్సు తిరగబడడంతో వరద ప్రవాహంలో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయారు. ఈ బస్సులోని ప్రయాణీకులను కాపాడేందుకు వెళ్లిన రావూరు పోలీస్ స్టేషన్‌లోని ఇద్దరు హోంగార్డులు వరద ప్రవాహంలో చిక్కుకుని మృత్యువాత పడ్డారు.

ఇంత జరిగినా అధికారుల్లో కాసింత చురుకుదనం కూడా కనిపించడం లేదు. సహాయక చర్యలు కూడా ఇంకా వూపందుకోలేదు. అల్లూరు మండలంలోని చింతగుంట, ఉడ్‌హౌస్‌పేట, చవటపాళెం, చాకిరేవుగుంట గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగి పోయాయి. ఈ గ్రామాల ప్రజలను అల్లూరులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించిన అధికారులు చాలీచాలని తిండితో సరిపెట్టారు.

ఉద్దెపుగుంట, రాయపేట, ఇస్సపల్లి దళితవాడల్లోనూ నీరు చుట్టుముట్టింది. పై గ్రామాలకు వెళ్లి బాధితులను పరామర్శించి, సహాయం అందించాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇంత వరకు ఈ గ్రామాల మొఖం కూడ చూడలేదంటే ఆశ్చర్యపోక తప్పదు. రామన్నచెరువు, పైడేరు, కోవూరుపల్లి చెరువులకు గండ్లు పడడంతో వర్షపు నీరంతా అల్లూరు, బోగోలు మండలాల్లోని పల్లపు గ్రామాలకు చేరింది.

గతంలో ఎప్పుడూ లేనివిధంగా భారీ వర్షాలకు ముందు, ఆ తర్వాత సహాయక చర్యలు చేపట్టడంలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యింది.



బోగోలు మండలం కోవూరుపల్లిలో తెగిన చెరువు కట్టను పరిశీలిస్తున్న తెలుగుదేశం పార్టీ సర్వాధినేత చంద్రబాబు నాయుడు



ఇది పల్లెటూరు కాదు; నెల్లూరు నగరంలో వరద నీటితో నిండిన మన్సూర్ నగర్‌లో ప్రజల పాట్లు.

భారీవర్షాలు, తుఫాన్‌లకు ప్రతిసారి తీరప్రాంత మండలాల్లోని పలు గ్రామాలు ముంపుకు గురవుతుంటాయి. ఈ విషయం జిల్లా యంత్రాంగానికి ప్రజా ప్రతినిధులకు కూడా తెలుసు. అయినా కూడా ఈ దఫా కురిసిన భారీవర్షాలపై అప్రమత్తం కాకపోవడం వీరి వుదాసీన వైఖరిని లోకానికి చాటి చెబుతుంది.

ముందస్తు చర్యలు లేకపోవడం కారణంగా జిల్లాలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించింది. అల్లూరు, బోగోలు, కావలి, విడవలూరు, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు, ముత్తుకూరు, చిల్లకూరు, నాయుడుపేట, బుచ్చిరెడ్డిపాళెం తదితర మండలాల్లోని 100 గ్రామాలు నీట మునిగాయి.

బోగోలు మండలంలోని పట్టపుపాళాలకు రవాణా మార్గం లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఈరోజుకూ అధికార యంత్రాంగం

అధికారుల చేతివాటం!

సందట్లో సడేమియా అన్న సామెతను గుర్తుచేస్తూ కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించారు. భారీవర్షాల కారణంగా ముంపుకు గురైన గ్రామాల ప్రజలకు పునరావాసం పేరుతో భోజనాలు, తాగునీరు సరఫరా చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు భోజనాల ఏర్పాట్లు ఎక్కువ మందికి తయారు చేయించినట్లు లెక్కలు చూపి తమ జేబులు నింపుకున్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో రెండు కిలోల బియ్యం పంపిణీచేసి 20కిలోల బియ్యం పంపిణీ చేసినట్లు రికార్డుల్లో రాసుకున్నారు.

అలాగే చిల్లకూరు మండలంలోని తిప్పగుంటపాళెం గ్రామంలోకి వరదనీరు చేరగా అక్కడ కొంతమందికి మాత్రమే 20కిలోల బియ్యం పంపిణీ చేసి అందరికి ఇచ్చినట్లుగా ప్రకటించారు. 5 వీధుల్లో కిరోసిన్ ఇంత వరకు ఎక్కడా పంపిణీ జరుగలేదు. నీరు చేరి పడిపోయిన గృహాలకు సంబంధించి సర్వే చేసేందుకు నియమించిన సిబ్బంది కూడా పై అధికారుల కంటే తామేమీ తీసిపోలేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. పూర్తిగా కూలిపోయిన ఇంటికి 6వేలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి 5వేలు, ఇంట్లోకి వర్షపునీరు చేరితే 4వేల రూపాయలు నష్టపరిహారంగా అందజేయాలని జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.


దీన్ని ఆసరా చేసుకొన్న ఎన్యుమరేటర్లు, అధికారులు కుమ్మక్కై ఇష్టానుసారంగా సర్వే చేశారు. మళ్లీ ప్రభుత్వ సొమ్ము స్వాహా చేసే అవకాశం రాదన్న వుద్దేశంతో బాధితులకు తెలియకుండానే పేర్లు నమోదు చేసుకుంటున్నారు. అధికారుల అవినీతి విషయం నెల్లూరులోని మన్సూర్‌నగర్, ఖుద్దూస్‌నగర్‌లలో బయట పడింది. నిజమైన బాధితులు సర్వేచేసిన జాబితాలో తమ పేర్లు లేవంటూ తహశీల్దార్ కార్యాలయం, ఎమ్మెల్యే ఇంటి చుట్టూ తిరుగుతున్నారు.

ఇదిలా వుండగా జిల్లాలో కురిసిన భారీవర్షాల కారణంగా ముంపుకు గురైన గ్రామాల ప్రజలను పరామర్శించేందుకు మంత్రులు జిల్లాలో పర్యటించారు. ఈ మంత్రుల పర్యటన వల్ల బాధితులకు సహాయం అందక పోవడంతో పాటు అధికారుల పనులకు కూడా ఆటంకం ఏర్పడింది. రోజుకో

కొరవ 14వ పేజీలో

అందరినీ ఆదుకొంటాం!


భారీవర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రజలందరిని ప్రభుత్వం ఆదుకుంటుంది. ఇప్పటికే ముంపుకు గురైన గ్రామాలలో బియ్యం, కిరోసిన్ పంపిణీ చేయడం జరిగింది. జరిగిన నష్టాలను



అంచనా వేసేందుకు వివిధ శాఖల అధికారులు బృందాలుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారు. సహాయం అందించడంలో ఎటువంటి వివక్ష లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

అనం రామనారాయణరెడ్డి,
సమాచార మంత్రి


ముందస్తు జాగ్రత్తలే తీసుకోలేదు!



జిల్లాలో భారీ వర్షాలు వారం రోజులుగా కురుస్తున్నప్పటికి ముందస్తు చర్యలు అధికారులు తీసుకోలేదు. దీని ఫలితంగా పలు చెరువులకు గండ్లు పడి కింది గ్రామాలను ముంచెత్తాయి. గ్రామాలలో నీరు చేరి ప్రజలు తిండి తిప్పలకు ఇబ్బందులు పడుతున్నా అధికారులు గ్రామాల వైపు వెళ్లలేదు. సహాయక చర్యలు వేగవంతం చేసి ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, టిడిపి ఫ్లోర్ లీడర్, జిల్లా పరిషత్, నెల్లూరు

సహాయక చర్యల్లో విఫలం!



భారీవర్షాల కారణంగా వరద ముంపుకు గురైన గ్రామాల ప్రజలకు సహాయక చర్యలు చేపట్టడంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కల్వర్టులు, వాగుల దగ్గర ప్రమాదపు సూచికలు ఏర్పాటు చేయడంలో కూడా నీటి పారుదలశాఖ అధికారులు విఫలం చెందారు.

కొమ్మి లక్ష్మయ్యనాయుడు, శాసనసభ్యులు, ఆత్మకూరు

"ఏమిటి!" కుతూహలంగా అడిగింది కవిత. "తన బాధలు చూడలేక కావీని మేమే పంపించేశాం! చాలా రహస్యం! ఎవరికీ చెప్పకండి!" "చెప్పను మరి మీ మామ్ వాళ్లు మిమ్మల్నేం అన్లేదా?" "వాళ్లకి మామీద అనుమానం వున్నా, మేం ఇంత సాహసం చేస్తామని వాళ్లు ఊహించలేదు. కావీ కారు తీసుకెళ్తుంటే మా అంకుల్ ఎక్కడ చూస్తాడో అని ఆయన రూమ్ డోర్ లాక్ చేశాం. కావీ వెళ్లాక తీశాం అనుకోండి!


కానీ తర్వాత కావీ ఏమైందో మాకు తెలియదు!" దిగులుగా అన్నాడు బుష్. "తనంటే మీకంత ఇష్టమా?" "యా! తనంటే మా ఇద్దరికీ చాలా ఇష్టం! నిజంగా తను చాలా మంచిదాంటీ. మీలాంటి పెద్దల్ని అంటీ అనాలని కూడా తనే చెప్పింది" "నిజం అంటీ! కావీ చాలా మంచిది. మా చేడ్ ఆమెని మోసంచేసి పెళ్లి చేసుకొని ఇక్కడికి తీసుకొచ్చాట్ట! ఓ సారి పెళ్లయ్యాక ఇంకోసారి పెళ్లి చేసుకోవ్యాదదట కదా! మా ఫ్రెండ్ చెప్పింది. అయినా డేడ్ చేసుకున్నాడు. పోనీ చేసుకొని కావీని సరిగ్గా చూసుకున్నాడా? లేదే. మామ్‌తో కలసి ఆమెను చాలా రకాలుగా ఏడ్పించాడు. పాపం కావీ! అన్నింటినీ భరిస్తున్నా, మమ్మల్ని చాలా ప్రేమగా చూసుకునేది. అందుకే తనంటే మాకు చాలా ఇష్టం!" ఆరిందలా అంది స్వీటీ. "మరి మీరింత సాయం చేశారు కదా! వెళ్లాక మీకేమైనా ఫోన్ చేసిందా?" "ప్చ్! చేసేదే ఆంటీ! కానీ పాపం! తనకి వీలయి వుండదు. నిజంగా మేమంటే తనకి చాలా ఇష్టం!" అన్నాడు బుష్. "మరి ఆవిడతో మాట్లాడాలని మీకు లేదా?" "ఎందుకు లేదాంటీ! తనెళ్లిందగ్గర్నించీ మాకు ఒకటే దిగులు తనెక్కడికెళ్లిందో అని!" "మీకేం దిగులక్కర్లేదు! తను క్షేమంగానే వుంది!" నవ్వుతూ అంది కవిత. "వ్వాటి! కావీ క్షేమంగానే వుందా? తను మీకు తెలుసా?" ఆతృతగా అడిగాడు బుష్. "తెలుసు! తను ఇక్కడే వుంది! కావాలంటే మాట్లాడొచ్చు!" "అయితే వెంటనే కావీకి ఫోనివ్వండాంటీ!" వుత్సాహంగా అన్నాడు బుష్. "ఇస్తాను. కానీ ఓ కండిషన్!" "చెప్పండాంటీ!" "తను ఫోన్ చేసినట్టు మీవాళ్లెవరికీ చెప్పకూడదు!" "ఓస్! అంతేనా! కావీ విషయంలో మేం మా వాళ్లతో చాలా అబద్దాలే చెప్పాం! అసలు ఈ ఇంట్లోంచి తనని పంపిందే మేమ యితే తన గురించి మావాళ్లకి మేమెం దుకు చెప్తాం!" "దట్స్ గుడ్! అయితే మీ కావీతో మాట్లాడండి" అంటూ ఫోన్ కావేరికిచ్చింది కవిత. "హలో కావీ!" పిల్ల లిద్దరూ వుత్సాహంగా అన్నారు. "యా! నేనే కావీని! మీరెలా వున్నారు!" ఆప్యాయంగా అడిగింది కావేరి. "ఏం బాగాలేం కావీ! డేడ్ మామ్‌తో పోట్లాడి వెళ్లిపోయాడు. పాపం! మామ్ బతిమాలినా విన్లేదు. నీతోపాటు ఇండియా వెళ్లిపోతాన న్నాడు. మామ్ బతిమాలింది, ఏడ్చింది. మేం కూడా వెళ్లద్దని కాళ్లు పట్టుకుని ఏడ్చాం. అయినా వినకుండా వెళ్లిపోయాడు!" దాదాపు ఏడుస్తూ అన్నాడు బుష్. "కావీ! డేడ్ నీ దగ్గరికొచ్చాడా?" అమాయకంగా అంది స్వీటీ. క్షణం తడబడి, "లేదమ్మా మీ డేడ్ నాదగ్గరికి రాలేదు. రాడు కూడా. అయినా నేను ఇండియా వెళ్లి పోతున్నానుగా!" అంది నవ్వుతూ. "నువ్వు ఇండియా వెళ్లిపోతు న్నావా!" "యా! త్వరలో వెళ్లిపోతున్నాను. మీ మామ్‌కి వస్తే మీ డేడ్‌కు కూడా చెప్పు!" "అయితే మా డేడ్ నీతోపాటు రాడా!" ఆశగా అన్నాడు బుష్. "ఛ! తను నాతో ఎందుకొస్తాడు! తనకి మీరు, మీ మామ్ వున్నారుగా. "థాంక్యూ కావీ! మా డేడ్ నీతో పాటు వెళ్లిపోతాడేమో అని మేమూ, మా మామ్ కూడా తెగ బెంగ పడిపోయాం!" తేలిగ్గా అంది స్వీటీ. "నేనెళ్లిపోతే.. నన్నెప్పుడైనా తల్చుకుంటారా!" కావేరి గొంతు వణికింది. "అమ్మో! నిన్నెలా మర్చిపోతాం కావీ! నువ్వే ఇండియా వెళ్లి మమ్మల్ని మర్చిపోతావ్!" అన్నాడు బుష్. "మేం పెద్దయ్యాక నీకోసం ఇండియా వచ్చి కలుస్తాం. అప్పుడు మాత్రం 'మీరెవరు!' అని అడక్కు!" అంది స్వీటీ. "నా వూపిరి వున్నన్నాళ్లు మిమ్మల్ని మర్చిపోను. మీరు మాత్రం

జరిగిన కథ

డెట్రాయిట్‌లో వెంటబడి వేధించిన విక్రమ్‌పై పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని కావేరిని కవిత ప్రశ్నిస్తుంది. పిల్లలు బుష్, స్వీటీలను అనాథలుగా చేయకూడదనే ఆ పని చేయలేదని కావేరి చెబుతుంది. కవిత, బుష్, స్వీటీలతో ఫోన్‌లో కావేరి మాట్లాడేలా చేస్తుంది. ఇక చదవండి....

వక్కగా చదువుకుని పుర్తిలోకి రావాలి. మీ గురించి విన్న వేను "మా బుష్, స్వీటీ ఎంత గొప్పవాళ్లయ్యారు! అని పొంగిపోవాలి!" గద్గద స్వరంతో అంది కావేరి. "తప్పకుండా కావీ! నువ్వెలా వున్నావ్!" "మీ దయవల్ల చాలా బాగున్నాను!" "అంత పెద్దమాటలు మాకర్థం అవవు కానీ, ఇక్కడ మాట్లాడినట్టే మాట్లాడు!" నవ్వాడు బుష్. మరి కాస్సేపు ఏవేవో మాట్లాడుకున్నారు ముగ్గురూ. "బై బుష్! బై స్వీటీ! డోంట్ ఫర్ గెట్ మీ!" దుఃఖం నిండిన గొంతుతో అంది కావేరి. పిల్లలక్కూడా ఏడుపొచ్చేసింది. ఒకర్నొకరు ఓదార్చుకున్నారు చివరగా. "నేను ఫోన్ చేసినట్టు ఎవరికీ చెప్పరుగా?" అంది కావేరి. ప్రాణం పోయినా చెప్పం! మా గురించి నీకు తెలుసుగా! రికార్డయిన నెంబర్ చూసినా, రాంగ్ నెంబర్ అని నమ్మిస్తాం!" అంటూ అభయం ఇచ్చారు పిల్లలు. మరో రెండు నిమిషాల తర్వాత ఫోన్ పెట్టేసింది కావేరి. స్పీకర్ ఫోన్‌లోంచి వాళ్ల సంభాషణంతా విన్న కవిత. "యువార్ రైట్. వాళ్లు చాలా మంచి పిల్లలు. నువ్వంటే ప్రాణం ఇస్తారు!" అంది మెచ్చుకోలుగా. "ఎస్! కానీ అలాంటి వాళ్ల కడుపున ఇలాంటి పిల్లలు ఎలా పుట్టారా అన్నదే ఆశ్చర్యం!" అంది కావేరి. "పిల్లల కోసం తండ్రిని క్షమించాలనుకున్న నీ నిర్ణయాన్ని అభినందిస్తున్నాను!" మన స్ఫూర్తిగా అంది కవిత.

ఆఫీసులో కూర్చుని సీరియస్‌గా ఏదో ఫైల్ చూస్తున్నాడు జనార్దన్. అప్పుడే అతని అనుమతి తీసుకొని లోపలికి వచ్చాడు భార్గవ. "ఏమిటి మిస్టర్ భార్గవా!" నవ్వుతూ అడిగాడు జనార్దన్. కావేరి విషయం, ఆమెకి సంబంధించిన విషయం కాకపోతే భార్గవతో ఆప్యాయంగానే మాట్లాడుతాడు అతను. "లాయర్ గారమ్మాయి పురిటికని, ఆయన, ఆయన భార్య స్టేట్స్ కెళ్తారట. ఆర్నెల్లదాకా రారు. కానీ ఈ



వ్యవహారాలు మాట్లాడాలంటే ముఖ్యంగా ఆయనే వుండాలి. కానీ కావేరి రాలేదు. ఎప్పుడొస్తుందో తెలియదు. అందుకే లాకర్లోని జహ్యూరీ, మీ ఇనపెట్టెలోని జహ్యూరీ లిస్ట్ ప్రకారం వున్నాయో లేదో చూసి.... అఫ్‌కోర్స్! చిన్న మెత్తు బంగారం పోదనుకోండి! మా పెద్ద మనుష్యుల సమక్షంలో మీకంద జెయ్యాలనుకుంటున్నాము. కావేరి వచ్చేదాకా వాటిని మీరు కాపాడి ఆమెకు అప్పగించాలి. ఇంక వాటితో మాకెలాంటి సంబంధం వుండదు. ఆర్నెల్ల తర్వాత, కావేరి వచ్చివుంటే కావేరికి, లేకపోతే సార్ విల్లు ప్రకారం చేద్దాం. మరి.... ఈ భారం మీరు మొయ్యగలరా!" సరళంగా. జనార్దన్‌కి ఆనందం తన్నుకొచ్చింది. అయినా తేలకుండా. "అంతటి బాధ్యత తీసుకోవడం కష్టమే! పోనీ మీరు తీసుకోకూడదు ఆ బాధ్యత!" అన్నాడు. "అమ్మో! ఆ నగల లిస్ట్ తల్చుకుంటేనే నాకు దడగా వుంది. ఇంక వాటి బాధ్యత నేనెలా తీసుకోగలను. అయినా నగలు ఇంట్లో వుంటేనే ఎంత టెన్షన్‌గా వుంటుందో మీకు తెలియందా! అందులోనూ పరాయి వాళ్ల నగలు, లిస్ట్ రాసి వుంచి మరీ విల్లులో రాసిన నగలు. ఓహ్! మీరు కాబట్టి నిప్పును ఒళ్లో పెట్టుకొన్నట్టు ఇంట్లో పెట్టుకున్నారా నగలు!... రేపు నలుగురిలోనూ అన్ని నగల జాబితా చూశాక... మీ నగలు కూడా లాకర్లోనే దాచుకోండి. కావేరి వస్తే ఇవ్వొచ్చు. లేకపోతే మీరే తీసుకోవచ్చు!" సలహా ఇచ్చాడు భార్గవ. "ఛ! నేనెలా తీసుకుంటాను. కావేరి రాకపోతే అవి ఏ దేవుడి దగ్గరకో తరలిపోతాయి!" నవ్వాడు జనార్దన్. "అదంతా తర్వాత సంగతి. కావేరి వస్తే చిక్కేలేదు. మళ్లీ ఆమె వెళ్లే ముందు ఆమె చేత మీక్కావలసినట్టు రాయించుకోండి. తనెలాగూ ఇక్కడ వుండదుగా" "సరే... సరే.... ఇంతకీ లాకర్లోనూ, మా ఇంట్లోనూ వున్న నగల లిస్టు...." "ఫోటో స్టాంట్ కాపీ వుంది. ఇమ్మంటారా!" అంటూ తన బేగ్‌లోంచి ఓ కవరు తీసి అతనికందించి, "రేపు సోమవారం మేమంతా మీ ఇంటికొస్తాం మీ ఇంటి లిస్ట్ కాగానే లాకర్లలోని నగలు చూద్దాం! మీకే అభ్యంతరం లేదుగా?" "నా కభ్యంతరం ఏముంటుంది! అయినా ఇంకా అయిదు రోజులుందిగా ఆ సోమవారం. ఈలోగా మనం ఎన్ని సార్లు కలుస్తాం!" నవ్వాడు జనార్దన్. "మరి నేనొస్తాను. కావేరి ఫైనాన్స్‌కెళ్లాలి!" అంటూ లేచాడు భార్గవ. అతను వెళ్లి పోయాక. నగల తాలూకు కాపీ ఓసారి తీసి చూడాలనుకొని, మళ్లీ ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు జనార్దన్. సోమవారం అనుకున్న టైమ్‌కి భార్గవ, లాయరు, మరో ఇద్దరు పోలీసాఫీసర్లు వచ్చారు 'వంశధార'కి. వాళ్లకి జనార్దన్ దంపతుల నుండి మంచి ఆతిథ్యమే లభించింది. మహేష్, రమపై నుంచే కింద జరిగేవి గమనిస్తున్నారు. శశాంక్ తన గదిలో కూర్చున్నాడు. అతని మొహం భావరహితంగా వుంది. భీముడు, పరికొండరు తాడిత మొహాలతో దిక్కు దిక్కులంటూ పనులు చేసుకుంటున్నారు.

వాళ్లకి కావేరి లేకుండా నగలని ఇవ్వడం పరం చేయడం ఏ మాత్రం నచ్చలేదు. కానీ వాళ్లేం చెయ్యగలరు? "భార్గవ బాబు కూడా మారిపోయాడు!" అనుకున్నారు మనసులో. "ఇంక బయల్దేరుదామా?" వాచ్ చూసుకుంటూ అన్నాడు భార్గవ. "ముందు.... మా ఇంట్లో నగలు చూడండి!" అన్నాడు జనార్దన్. "మీ ఇంట్లో నగలెక్కడికి పోతాయండీ! వాటిని మళ్లీ చూద్దాం!" నవ్వాడు లాయర్. వాళ్ల మాటల్లోని మార్పుకి ఆశ్చర్యపోయాడు జనార్దన్, సుమిత్ర. వాళ్లిద్దరూ అనుకోకుండా ఖరీదైన ఓ కారు పోర్టికోలోకొచ్చి ఆగింది.

అంజా అటుకేసి చూశారు. "ఇంకా ఎవరైనా రావాలా?" అంది సుమిత్ర లేచి నిల్చుంటూ. "హాయ్! పిన్ని" అందో గొంతు. "కావేరి... నువ్వా?" అప్రయత్నంగా అంది సుమిత్ర. కారణం కావేరి మునపట్లా చీరలో లేదు. ఖరీదైన జీన్స్ పాంట్, టీ షర్టులో వుంది. బాబ్ అయితే లేదుకానీ జుట్టుని అందంగా కొప్పు చుట్టుకుంది. కళ్లకి ఆకర్షణీయమైన గ్లాసెస్ వున్నాయి. ముచ్చట గొలిపే బంగారు వాచ్ ఆమె తెల్లని చేతికి మరింత అందాన్నిచ్చింది. "ఏంటలా అయిపోయారు! అంకుల్! నేను! మీ కావేరిని! హాయ్ బాబాయ్! ఎలా వున్నారు! అన్నట్టు బావేడి! గడగడ మాట్లాడేస్తూ లోపలి కొచ్చింది కావేరి. "నిజంగా మాకావేరి తల్లే! ఎంత మారిపోయింది? ఎలా వున్నావురా!.. ఫోనైనా చెయ్యకుండా వచ్చావేం... అన్నట్టు విక్రమ్ రాలేదా!" అంటూ ఆప్యాయంగా పలకరించాడు జనార్దన్. సుమిత్రయితే కావలించుకుని. "నీకోసం ఎంత కలవరిస్తున్నాం తల్లీ!... ఫోన్ చెయ్యడం కూడా మానేశావ్! మీ ఆయనేడీ!" అంది ఆప్యాయంగా. "ఆయనా లేడు, ఈయనా లేడు. నేనే వచ్చేశాను. అన్నట్టు అంకుల్! ఆంటీ ఎలా వున్నారు! కులాసానా, చిక్కిందా!" అంది భార్గవతో. "ఆంటీకేమైంది!" విస్మయంగా అన్నాడతను. "ఆవిడకేదో పెద్ద సుస్తీ చేస్తే మీరు లాంగ్‌లీవ్ పెట్టి ఎటో వెళ్లిపోయారని, నా పెళ్లయ్యాక మాబావ విరక్తితో ఇల్లు వదిలి పోయాడనీ మా పిన్నీ వాళ్లు చెప్పారు. మా బావ ఇంకా రాలేదా?" దిగులుగా అంది కావేరి. గతుక్కుమన్నారు

రావినూతల సువర్ణాకన్నన్

జనార్దన్ దంపతులు. "హాయ్ కావీ!" అంటూ వచ్చి ఆనందంగా ఆమె చేతులు పట్టుకుని వూపేశాడు శశాంక్. "బావా... నువ్వా.... ఇక్కడే వున్నావా?" నీళ్లు నిండిన కళ్లతో అడిగింది కావేరి. అతనేదో అనబోతుంటే మహేష్, రమా, భీముడు మిగతా పరివారము బిలబిల్లాడుతూ వచ్చేశారు. అందర్నీ ఆప్యాయంగా పలకరించి. "అవునూ.. ఏంటంకుల! ఈ టైమ్‌లో లాయరంకుల్ వాళ్లందర్నీ తీసుకొని మరీ వచ్చారు! అంది చనువుగా. విషయం చెప్పి. "నీ దగ్గర్నించి ఎలాంటి సమాచారమూ లేదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. నువ్వొచ్చేశావుగా ఇంక బాధ లేదు" నవ్వాడు భార్గవ. అందరూ ఆమె రాకకు ఆనందించారు. "చాలా మారిపోయావ్! మునుపటి పిరికితనం, ముంగితనం, ఏం లేవు!" అంటూ మెచ్చుకున్నారు. "అంకుల్! ఇంతకీ... ఆంటీ..." "కావేరీ! అవన్నీ తీరిగ్గా తర్వాత మాట్లాడుకోవచ్చు. దూర ప్రయాణం చేసివచ్చావ్. కాస్త ఏదైనా తిని రెస్ట్ తీసుకుందువుగాని!" అంది సుమిత్ర ఆమె మాటకడ్డొస్తూ. "ఓ! కే! నేను రేపు ఫిఫ్టీన్త్‌కల్లా అక్కడుండాలి! ఆరోజు చాలా మంచిరోజని ఆరోజు ముహూర్తం పెట్టాను. ఈలోగా అన్ని పనులూ అయిపోవాలి!" అంది కావేరి భార్గవతో. "అలాగే!" అన్నట్టు తలసరించాడు భార్గవ. "అప్పుడేనా! కొన్నాళ్లు రెస్ట్ తీసుకో కావీ! మనసులో ఆనందపడిపోతూనే పైకి ప్రేమగా అన్నాడు జనార్దన్. "రెస్ట్‌కాక నేనక్కడ కష్టపడేది మాత్రం ఏముంది బాబాయ్ ఎ.సిరూమ్‌లో హాయిగా కూర్చోవడమేగా!" నవ్వింది కావేరి. ఓ శుభ ముహూర్తాన లాయరు, భార్గవ తదితరులు వచ్చి విల్లు ప్రకారం ఆస్తిపాస్తులు, వ్యాపార సంస్థలు, బ్యాంక్ బేలన్సు అంతా ఆమెకి అప్పగించేశారు. లాకర్లలో నగలేకాక ఇంట్లోవున్న నగలు సైతం కావేరి పరం అయిపోయాయి. "అబ్బ! నిజంగా మీరెంత మంచివాళ్లు బాబాయ్! ఇంత ఆస్తిని, కేష్‌ని, నగల్ని పిసరంత కూడా తగ్గకుండా కాపాడి నాకప్పగించారు. నాచిన్న నాటి నగల్ని కూడా మెరుగు తగ్గకుండా కాపాడారు. మీ రుణం ఈజన్మలో తీర్చుకోలేను!" అంది కావేరి ఆనందబాష్పాలు రాలుస్తూ. పొంగిపోయారు జనార్దన్ దంపతులు. "ఇంక ఈ వ్యవహారాలన్నీ నువ్వే చూసుకోవాలమ్మా! ముఖ్యమైన పేపర్లన్నీ నీకు హేండవర్ చేసేశాం. మమ్మల్ని పీకేసి నీకిష్టమైన వాళ్ళని పెట్టుకున్నా నిన్నడిగే వాళ్లుండరు!" నవ్వుతూ అన్నాడు భార్గవ.

(సశేషం)


మత్స్యకారులకు అన్యాయం

మత్స్యకారుల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశ పెడుతున్నామని పదే పదే ప్రభుత్వం, నాయకులు చెబుతున్నా ఆచరణలో మాత్రం అవి మత్స్యకారులకు అందనంత దూరంలో వుంటున్నాయి. ఎక్కడా వారి అభివృద్ధి కోసం చర్యలు చేపట్టిన దాఖలాలు కనపడడం లేదు. జిల్లాలో సముద్రతీరంలో నివసించే మత్స్యకారులు చేపల వేటపై

ఏరిచేరని ప్రభుత్వ పథకాలు

ఆధారపడే జీవనం సాగిస్తున్నారు. జిల్లాలోని 46 మండలాల్లో రెండు లక్షల మందికి పైగా వున్న మత్స్యకారుల్లో ఎక్కువ మంది నిరక్షరాస్యులే. ప్రభుత్వం వీరి సంక్షేమానికి, అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల గురించి వీరికి ఏ మాత్రం అవగాహన లేదు. అధికారులు ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారు తప్ప, నిజంగా మత్స్యకారుల

తొరవ 14వ పేజీలో



నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో వరద నష్టాలు, సహాయక కార్యక్రమాలపై సమాచార శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను చూస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి. ప్రక్కన ఎమ్మెల్యేలు వివేకా, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, విష్ణు, కలెక్టర్ రవిచంద్ర వున్నారు.

క్లాసు పీకిన కొమ్మి!

ఆవేశం, దుందుడుకుతనానికి పేరుబడ్డ ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఒక్కసారిగా శాంత మూర్తిలా మారితే ఎవరికైనా ఆశ్చర్యంగా వుంటుంది. అలాంటి సంఘటన ఇటీవల కలువాయిలో జరిగింది. తన శైలికి భిన్నంగా మాస్టార్‌గా అవతారం ఎత్తాడు కొమ్మి కలువాయి మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య

శ్రద్ధగా విన్న అధికారులు

అతిథిగా విచ్చేసిన లక్ష్మయ్య నాయుడు ఆవేశానికి లోనుకాకుండా, ప్రభుత్వ పథకాల తీరు తెన్నులపై కూలంకషంగా వివరించడంతో సమావేశానికి హాజరైన వారంతా విద్యార్థుల్లాగా బుద్ధిగా కూర్చొని వినడం చూసే వారిని ఆశ్చర్యపరిచింది. ఇందిరమ్మ ఇళ్లు, జాతీయ ఉపాధి హామీ, పశుక్రాంతి, ఇందిరక్రాంతి, వ్యవసాయం, ఉద్యానవనం,

తొరవ 14వ పేజీలో


అంగట్లో అంగన్‌వాడీ పోస్టులు!

సాధారణంగా ఏ ఉద్యోగానికైనా కనీస విద్యార్హత, ఇతరత్రా నియమ నిబంధనల ప్రకారం నియామకాలు జరుగుతుంటాయి. అర్హత ప్రాతిపదికతో పాటు కొద్దిగా రాజకీయ నాయకుల రెకమండేషన్లు పనిచేస్తుండడం సహజంగా జరుగుతుంది. అయితే గత ఏడాది డిసెంబరు నెలలో జరిగిన అంగన్‌వాడి పోస్టుల నియామకాల్లో అధికారులు అర్హతలను ప్రక్కనపెట్టి కేవలం ఎమ్మెల్యేల సిఫార్సులకు అధిక ప్రాధాన్యమివ్వడం, కొన్నిచోట్ల దళారులు రంగ ప్రవేశం చేసి ఒక్క పోస్టుకు ఐదువేల రూపాయల నుంచి పదివేల రూపాయల వరకు బహిరంగంగా బేరం పెట్ట

అమ్మేస్తున్న నాయకుల అనుచరులు

డం జరిగింది. మొత్తం 655 అంగన్‌వాడి పోస్టుల్లోనూ ఇదే తంతు. అనర్హులకే పోస్టులివ్వడంతో అర్హులైన వారు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారు. మరో వైపు అందరు ఎమ్మెల్యేల సిఫార్సులు పనిచేసినా, ఆత్మకూరు నియోజక వర్గంలో మాత్రం ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు చెప్పినవారికి మాత్రం అధికారులు మొండిచేయి చూపారు. కలెక్టర్, ఆనం సోదరులతో వైరం కారణంగా పావం కొమ్మి సిఫార్సు చేసిన పేర్లు వారి పాలిట శాపాలుగా మారాయి. దీంతో కొమ్మి సంబంధిత మంత్రిపై అక్రమాలు తెలిపేస్తే తెచ్చారు. కలువాయి మండలంలోని కెసి.గోపవరం, లలితానగర్, బాలాజీ

తొరవ 14వ పేజీలో



జిల్లా పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవిచంద్ర. వేదికపై మంత్రులు రామనారాయణరెడ్డి, రాజ్యలక్ష్మమ్మ, జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి వున్నారు.



బుజబుజనెల్లూరులో వరద బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న నెల్లూరు రూరల్ జడ్పీటిసి రుక్మిణి, తెలుగుదేశం నేత ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి.

ప్రేమకు వెలకట్టిన పోలీసులు!

ప్రేమ పేరుతో తనని వంచించి గర్భం దాల్చడానికి కారణమైన దగాకోరు ప్రేమికుడ్ని గురించి పోలీసులకు ఫిర్యాదుచేసి, న్యాయం చేయమని వేడుకొన్న యువతికి పోలీసులు ప్రేమకు విలువ కట్టిస్తామన్న ఉదంతం కప్పరాళ్లతిప్ప పోలీస్ స్టేషన్‌లో జరిగింది. బోగోలు మండలం బిట్రగుంట విశ్వనాధరావుపేట పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన అనుపల్లి రాధ, అదే గ్రామానికి చెందిన మూవులూరి బాలాజీ

కప్పరాళ్లతిప్పలో అన్యాయం

ప్రేమించుకొన్నారు. పెళ్లి చేసుకొంటానని నమ్మించడంతో ఆ యువతి అతని మాటలు నమ్మింది. కాస్త ముందుకెళ్లడంతో గర్భం దాల్చింది. అప్పటి వరకు పెళ్లి చేసుకుంటానన్న బాలాజీ, రాధ గర్భవతి అయ్యిందని వరాలై పోయాడు. మోసపోయానని గ్రహించిన రాధ పోలీసుల వద్దకు వెళ్లి తనకు న్యాయం చేయాలని బాలాజీతో పెళ్లి జరిపించాలని వేడుకొంది. ఎస్ఐ ఫిర్యాదు తీసుకొని కానిస్టేబుళ్లను విచారించమని ఆదేశించారు. న్యాయం జరుగుతుందని, బాలాజీతో

తొరవ 14వ పేజీలో

బహిరంగ మార్కెట్‌లో కు.ని. సాధనాలు!

అవినీతి గడ్డి మేసే వారికి అది, ఇది అన్న తేడా లేకుండా దేనినైనా తమకు అనుకూలంగా మలచుకొని, లబ్ధి పొందడం అలవాటు. అలాంటి వారిలో వైద్య ఆరోగ్య సిబ్బంది ముందుంటారు. ప్రభుత్వం కుటుంబ నియంత్రణ పాటించడానికి కండోములు, కాపర్ టీలు, ఓరల్ పిల్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేస్తుంది. తాత్కాలికంగా కుటుంబ నియంత్రణ పాటించేందుకు వీటిని వినియోగిస్తారు. శాశ్వత కుటుంబ నియంత్రణ కోసం ట్యూబెక్టమి, వ్యాసెక్టమి, బటన్ హోల్ ఆపరేషన్లు చేయించుకొంటుంటారు. చిన్న వయసులో వివాహం అయిన మహిళలు గర్భం ధరించడం వలన రక్తహీనత కలగకుండా వుండేందుకు, బిడ్డకు బిడ్డకు మధ్య కొంత ఎడం వుండేందుకు దంపతులకు హెల్త్ వర్కర్లు కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి వివరించి వారికి నిరోధ్, కాపర్‌టీలు, ఓరల్ పిల్స్ అందజేయాలి. ప్రభుత్వం వీటికోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చుపెడుతుంది. అయితే

తొరవ 14వ పేజీలో

వైద్య ఆరోగ్య శాఖలో మరో కుంభకోణం



చెరువు లోతట్టు ప్రాంతాల్లో సాగు చేస్తున్న సన్నకారు రైతుల భూముల స్వాధీనాన్ని నిరసిస్తూ నెల్లూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు ఇక్కా వెంకయ్య, వాకూరు రామయ్య, మోహన్‌రావు తదితరులు.

రోజ్‌వుడ్ ఫ్రేమ్స్‌తో ఇల్లు స్వర్గసీమ!







దమైన చిత్తరు అంవులను గృహాలలో అలంకరించు కొనేందుకు ఎవరైనా ఇష్టపడతారు. పెయింటింగ్స్, ఫోటో ఫ్రేములు, కళాత్మకత వుట్టిపడే వస్తువులు ఇలా రకరకాలైనటువంటివి ఇళ్లలో పెట్టుకోవడం అనేది ఆయా వ్యక్తుల అభిరుచులపై ఆధారపడి వుంటుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతిఒక్కరు తమ స్థాయికి తగినట్లు ఇంటిని అందంగా తీర్చిదిద్దు కొనేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. భవనం చిన్నదైనా, పెద్దదైనా వున్న ఇంటిని చూడ ముచ్చటగా చేసుకొనేందుకు తమకు తోచిన రీతుల్లో ముస్తాబు చేసుకొంటారు. ఇంటి అలంకరణకు ప్రత్యేకంగా ఇంటీరియర్ డిజైనర్ల సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుంది. అంతటి ప్రాధాన్యత ఇంటి అలంకరణలకు ఇవ్వడం అనేది ఇటీవల కాలంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అలాంటి అలంకరణ ప్రియులకోసం కొత్తగా మార్కెట్‌లోకి వచ్చి వున్నాయి రోజ్‌వుడ్ ఫ్రేమ్స్. మైసూరుకు చెందిన కళాకారులు తమ హస్తకళా నైపుణ్యంతో తయారు చేసిన ఈ రోజ్‌వుడ్ ఐటమ్స్ కళాకారుల నైపుణ్యానికి అద్దం పట్టేలా వున్నాయి. పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించేలా వున్న చిత్రాలు, గొర్రెల కాపరుల బొమ్మలు, కడవలతో నీటిని తీసుకొని పోతున్న మహిళలు, వెంకటేశ్వరస్వామి, శ్రీరాముడు, తదితర దేవుళ్ల బొమ్మలు ప్రకృతి సౌందర్యాలను తమ హ్యాండ్ వర్క్‌తో వుడ్‌ను ఉపయోగించి తీర్చిదిద్దిన చిత్రాలు చూపరులను విశేషంగా ఆకట్టుకొంటున్నాయి. వివిధ రకాల జంతువుల బొమ్మలు రోజ్‌వుడ్ ఫ్రేముల్లో దర్శనమిస్తున్నాయి. ట్రంకురోడ్డు బసోటాకేక్స్ వద్ద గల గిఫ్ట్ పార్క్‌లో ఈ రోజ్‌వుడ్ ఐటమ్స్ అందుబాటులో వున్నాయి. మూడు వందల యాభై రూపాయల పైగా ధరల్లో వివిధ సైజుల్లో రోజ్‌వుడ్‌తో మైసూరు హస్త కళాకారులు తయారుచేసినవి దొరుకుతున్నాయి. గృహాలను కళాత్మకంగా వుండే ఫ్రేమ్‌లతో అలంకరించుకోవాలని అనుకొనే వారు గిఫ్ట్‌పార్క్‌లో లభించే రోజ్‌వుడ్ ఫేమ్‌లను కొనుగోలు చేయవచ్చు.

చలిని కాచుకోను సరికొత్త స్వెట్టర్లు!





శరీరాన్ని ఎండవేడిమి, దుమ్ము ధూళుల నుంచి రక్షించేందుకు రకరకాల దుస్తులు ధరిస్తున్నట్లే వివిధ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఆయా కాలల్లో తగిన దుస్తులను వేసుకోవడం ప్రతి ఒక్కరు చేసే పని. ఎండా కాలంలో కాటన్ దుస్తులను వేసుకొన్నట్లే వర్షాకాలం, శీతాకాలల్లో చలి నుంచి రక్షణపొందేందుకు ఉన్నితో చేసిన స్వెట్టర్లను ధరిస్తుండడం జరుగుతుంది. అదేవిధంగా వర్షాకాలంలో గొడుగులు ఎన్ని వాడినా ఒళ్లు తడవకుండా వుండేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన రెయిన్ కోట్‌లను, జర్కిన్‌ను ప్రతి ఒక్కరూ వినియోగిస్తుంటారు. స్వెట్టర్లు, రెయిన్ కోట్‌లు సీజనల్ డ్రస్సులైనా వాటిని రకరకాల మోడల్స్‌లో మామూలు దుస్తులతో సమానంగా ఫ్యాషన్‌గా తయారుచేస్తున్నాయి ఆయా కంపెనీలు. స్వెట్టర్లు విషయానికే వస్తే ఉన్నితో చేసిన స్వెట్టర్లు గతంలో ఒకటి రెండు మోడల్స్‌లోనే దొరుకుతుండేవి. అయితే ఇప్పుడు వివిధ రకాల మోడల్స్‌లో అన్ని వయస్సుల వారికి అటు మహిళలకు, ఇటు పురుషులకు నచ్చేలా లభ్యమవుతున్నాయి. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన చీరలు, డ్రస్ మెటీరియల్స్‌లో ఎంబ్రాయిడరీ, డిజైనర్ రకాలు వచ్చినట్లే స్వెట్టర్లలోనూ రకరకాల ఎంబ్రాయిడరీ చేసినవి అందుబాటులో వున్నాయి. మహిళల కోసం ప్రత్యేకంగా జాకెట్ తరహాలోనూ స్వెట్టర్లు దొరుకుతున్నాయి. అలాగే చిన్నపిల్లలకోసం శరీరంతోపాటు తలను కప్పి వుంచేలా టోపిని కలిపి వుండే స్వెట్టర్లు, పురుషులకోసం ఫుల్‌హ్యాండ్స్, హాఫ్ హ్యాండ్స్ స్వెట్టర్లు వచ్చి వున్నాయి. స్వెట్టర్లు రెండు వందలయాభై రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు వున్నాయి. అలాగే వర్షానికి ఉపయోగించే రెయిన్‌కోట్‌లు అటు చిన్నారులకు, పెద్దవయసు వారికి దొరుకుతున్నాయి. చలి నుంచి కాపాడుకొనేందుకు, వర్షం నుంచి రక్షణ పొందుటకు అనువుగా వుండి రెండు రకాలుగాను ఉపయోగించేలా డ్యూయల్‌పర్పస్ డ్రస్సులు మహతి గిఫ్ట్‌పార్క్‌లో అందుబాటులో వున్నాయి. నాలుగు వందల నుంచి పదిహేను వందల రూపాయల ధరల్లో రెయిన్ కోట్‌లు ఇక్కడ దొరుకుతున్నాయి. లెదర్‌తో చేసిన జర్కిన్‌లు అందుబాటులో వున్నాయి.





మగువల కోసం మేకప్ కిట్స్!



మగువలు తమ అందచందాలను కాపాడుకొనేందుకు, మరింతగా తీర్చిదిద్దుకొనేందుకు, సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేసుకొనేందుకు బ్యూటీపార్లర్‌లను ఆశ్రయిస్తుంటారు. ఎవరికి వారు సౌందర్య పోషణకు అధిక ప్రాధాన్యమిస్తుంటారు. ఫంక్షన్లు, పండుగలు, విందులు, వినోదాలు ఏ కార్యక్రమమైనా, ఎక్కడికి వెళ్లాలన్నా మహిళలు మేకప్ వేసుకోందే కదలరంటే అతిశయోక్తి కాదు. సౌందర్య వస్తువులను పెద్ద పెద్ద కంపెనీలు తయారు చేయడానికి ప్రధాన కారణం మహిళలకున్న ఆసక్తి. బ్యూటీ పార్లర్‌లకు వెళ్లేవారు వున్నా ఎవరికి వారు తమ ఇళ్లలోనే అందుబాటులో వున్న సౌందర్య సాధనాలను వినియోగించి అందానికి మెరుగులు దిద్దుకుంటూ వుంటారు. దీనికి వివిధ రకాల మేకప్ సామాగ్రి అవసరం అవుతాయి. కాస్మాటిక్స్, మేకప్‌కు అవసరమైన వస్తు సామాగ్రిని అన్నింటిని మేకప్ కిట్‌ల పేరుతో వివిధ కంపెనీలు అందిస్తున్నాయి. మేకప్‌కు అవసరమైన అన్ని క్రీములు ఈ కిట్‌లలో దొరుకుతాయి. ఐ లైనర్, ఐ షాడో, లిప్‌స్టిక్, లిప్ గ్లాస్, లిప్ లైనర్, ఫౌండేషన్ క్రీమ్, మాయిశ్చరైజర్, పౌన్ క్రీమ్, రోజ్ పౌడర్, బ్రష్, క్రీములన్నీ ఈ మేకప్ కిట్‌లలో సర్వం సిద్ధంగా వుంటాయి. రకరకాల మోడల్స్‌లో లభించే ఈ మేకప్ కిట్లు చూసేందుకు ఆకర్షణీయమైన రీతుల్లో లభిస్తున్నాయి. రెండు వందల రూపాయల నుంచి ఐదు వందల రూపాయలకు పైగా ధరల్లో లభించే ఈ మేకప్ కిట్‌లు ఒక చోట నుంచి మరో చోటకు తీసుకొని పోయేందుకు అనువుగా వుండడంతో పాటు మంచి మోడల్స్‌లో లభ్యమవుతున్నాయి. మగువల మనసు దోస్తున్నాయి. తమ వద్ద ఈ కిట్‌ను పెట్టుకోవాలనే కాంక్ష కలిగిస్తున్నాయి. సౌందర్యాన్ని పెంపొందించు కొనేవారు ఈ మేకప్ కిట్లను వినియోగించు కోవచ్చు.

పులిహారం కాదది... బలిహారం!



ఆహారపొట్లాల తయారీలోనూ రెవిన్యూ చేతివాటం.

వానలు.... వరదలొస్తే రెవిన్యూ యంత్రాంగానికి పెద్ద పండగే. వరద సహాయక చర్యల్లో ఒక వైపు పాల్గొంటూనే పునరావాసంలో భాగంగా చేపట్టే చర్యల్లో బాగా నొక్కేసి లక్షాధికారులైన వీఏఓలు, ఆర్ఐలు, ఎమ్మార్వోలు జిల్లాలో లెక్కలేనంత మంది వున్నారు. అక్టోబర్ 27, 28తేదీల్లో జిల్లాలో భారీవర్షాలు పడి జనం జలదిగ్బంధనంలో చిక్కుకపోతే 29వ తేదీ మధ్యాహ్నం గానీ హెలికాప్టర్ నుంచి ఆహార పొట్లాలు జారవిడిచే పని చేపట్ట లేకపోయారు. ఈ పొట్లాల ద్వారా జారవిడిచిన పులిహారం, టమోటా రైస్ ప్యాకెట్ ద్వారా నెల్లూరు రెవిన్యూ యంత్రాంగం ఓ మోస్తరు మొత్తం వేనకేసుకొన్న వుదంతం శవాల మీద చిల్లర ఏరుకొనే సామెతను గుర్తుకు తెచ్చింది. ఆపద సమయంలో నగరంతో పాటు అల్లూరు, బోగోలు మండలాల్లో వరద బాధిత ప్రాంతాల్లో చిక్కుకొన్న వారికి ఆహార పొట్లాలను అందించను నగరంలోని పది హోటళ్ల వారితో రెవిన్యూ యంత్రాంగం ఒప్పందం చేసుకొంది. పొట్లానికి 10 రూపాయలిస్తామని చెప్పగా పులిహార వైపే హోటళ్ల వారు మొగ్గు చూపారు. కొందరు మాత్రం టమోటారైస్ ఇచ్చారు. పులిహారకు అవసరమైన నిమ్మకాయలు, చింతపండు చవకగా వున్నా హోటళ్ల యజమానులు నిమ్మ ఉప్పును పులిహార తయారీకి వినియోగించారు. టమోటా రైస్ అయితే హెలికాప్టర్‌లో ఎక్కించే లోగా చెడి పోయింది. పది వేల పులిహార ప్యాకెట్లు తీసుకొన్న హోటళ్లలో రెవిన్యూ యంత్రాంగం 15వేల ప్యాకెట్లు తీసుకొన్నట్లు బిల్లులు తీసుకొని చెల్లింపులు చేశారు. మొత్తం మీద లక్ష ఆహార పొట్లాలు, 50వేల

తొరవ 14వ పేజీలో



బాగా పని చేశారు.

కష్టపడిన పోలీసులు!

గతవారం రోజులుగా భారీవర్షాల కారణంగా సంభవించిన వరదలు, పొంగి పొర్లిన వాగుల్లో బాధితులను రక్షించేందుకు ఎప్పుడూ లేనట్లుగా పోలీస్‌శాఖ కష్టపడింది. విశాఖపట్నం వాతావరణ కేంద్రం నుంచి తుఫాను సందేశం రాగానే రెవిన్యూ యంత్రాంగం కన్నా జిల్లా ఎస్పీ మల్లారెడ్డి ముందుగా స్పందించారు. జిల్లాలోని తీరప్రాంత ఎస్ఐలందరితో సెట్ కాన్ఫరెన్స్ చేశారు. అల్లూరు, కావలి, బోగోలు మండల తీరప్రాంత మత్స్యకారులను ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలకు పోలీసులను పంపి తరలింప జేశారు. ఎస్ఐలు స్టేషన్లలో వుండేట్లు చేసి, సిఐలను, డిఎస్పీలకు వరద డ్యూటీలు వేశారు. వాగులు ఉప్పొంగి, చెరువులు తెగిన ఆత్మకూరు నియోజకవర్గంలో పోలీసులే తాళ్లు, ట్రైర్లు, తెప్పలపై వెళ్లి వరదలో చిక్కుకొన్న వాళ్లను రక్షించారు. మామిడికాల్వలో చిక్కుకొన్న బాధితుల్లో నలుగురైన బతికారంటే గూడూరు పోలీసులు పులికాట్ నుంచి తీసుకెళ్లిన బోటే కారణం. కోవూరు – చిట్వేల్ మధ్య వరదలో చిక్కుకొన్న బస్సులోని ప్రయాణీకులను కాపాడను జిల్లాకు చెందిన 20 మంది పోలీసులు తరలివెళ్లారు. పలువురిని కాపాడిన రావూరు స్టేషన్‌లో పనిచేసే హోమ్‌గార్డులు అలాబక్ష, నాగార్జునపై ప్రకృతి కన్నెర చేసి వరద ఉధృతిలో కలిపేసుకొంది. ఇంత సమర్థవంతంగా పనిచేసిన జిల్లా పోలీసులను ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి తన జిల్లా పర్యటనలో పొరపాటున కూడా ప్రశంసించ లేదు. పైపెచ్చు దొంగ డ్యూటీలుచేసి నాలుగు రాళ్లు వెనక వేసుకొన్న రెవిన్యూ యంత్రాంగాన్ని పొగడడం వినేవారికి విడ్డూరమనిపించింది. కాని ప్రశంస కన్నా డ్యూటీయే ముఖ్యమని పోలీసులను ఈ కష్ట సమయంలో ప్రజల వద్దకు పంపిన ఎస్పీ మల్లారెడ్డి అభినందనీయులు.



రవాణాశాఖ దీనికి బాధ్యత వహించాలి

మునిగింది పర్మిట్‌లేని బస్సు!

జిల్లాలో రవాణా, పోలీసు అధికారులు మరీ అవినీతిపరులై పోయారు. లంచమిస్తే చాలు ఎటువంటి తప్పుడు పనులు చేస్తున్నా చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. ఈ వుదాసీన వైఖరే గతవారంలో కురిసిన భారీవర్షాలకు నాయుడుపేట దగ్గర మామిడికాల్వలో కొట్టుకెళ్లి నలుగురి ప్రాణాలు నీట కలిపేసిన నెల్లూరు సిటీ బస్సు అందరికీ గుర్తుండే వుంటుంది. నెల్లూరు నగర శివారు ప్రాంతం కొత్తూరు వరకు తిరిగేందుకు ఈ బస్సుకు పర్మిట్ వుంది. నాయుడుపేటకు వెళ్లను పర్మిట్ లేదు. ఈ బస్సు యజమాని మల్లారెడ్డి పెళ్లి బృందంతో ఒప్పందం చేసుకొని అర్ధరాత్రి వేళ నెల్లూరు నుంచి నాయుడుపేటకు ఈ బస్సును పంపారు. ఉదయం ఆరు గంటలకల్లా నగరంలో ఈ బస్సు వుండాలని గట్టిగా చెప్పడంతో మామిడికాల్వ పొంగి ప్రవహిస్తున్నా డ్రైవర్ ఏమాత్రం లెక్క చేయకుండా ముందుకురికి బస్సును వాగులో దిగ బెట్టేశాడు. అధికారుల నుంచి సహాయం అందక పోవడంతో ఈ సంఘటనలో నలుగురి ప్రాణాలు పోక తప్పలేదు. ఎటువంటి రూట్ పర్మిట్ లేని బస్సులు, జీపులు నగరం నుంచి ఇతర ప్రాంతాలకు తిరుగుతున్నా నెల మామూళ్లు తీసుకొని రవాణా శాఖాధికారులు గమ్మునుండి పోతున్నారు. చెన్నై, బెంగుళూరు నుంచి తీసుకొచ్చిన బస్సులు, నెల్లూరు నగరం నుంచి బయట ప్రాంతాలకు రూట్ పర్మిట్ లేకుండా తిరగడానికి రవాణా, పోలీసు అధికారులే కారణమని ఘంటా పథంగా చెప్పొచ్చు. బస్సులు ఈ విధంగా తిరగడం వల్ల ట్యాక్స్ రూపంలో ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు నష్టం వస్తున్నా తమకు లంచాలు వస్తుండడంతో పట్టించు కోవడం లేదు. ప్రకృతి వైపరీత్యం, చేయగలిగినంత చేసామని చెప్పే మంత్రులు, అధికారులు పర్మిట్‌లేని బస్సులు తిరగకుండా చేసి వుంటే ఈ ప్రమాదం జరిగి నలుగురు ప్రాణాలు కోల్పోయేవారు కాదు. ఎవరు కాదన్నా.. ఎవరు ఔనన్నా మామిడికాల్వలో నలుగురు మృతికి అధికారులే బాధ్యత వహించక తప్పదు.

అధికారుల పీనితీరు బ్రహ్మాండం!

గత పదిరోజులుగా కురిసిన భారీవర్షాల కారణంగా జిల్లాలో 162 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. 4వ తేదీ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు 262 పునరావాస కేంద్రాలు పెట్టి 1,94,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తర



లించి వారికి భోజన సదుపాయాలు కల్పించాం. జిల్లాలో 13,914 ఇళ్లు పూర్తిగా, 4,566 ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ముంపుకు గురైన ఒక్కో కుటుంబానికి 20 కిలోల బియ్యం, ఐదు లీటర్ల కిరోసిన్ పంచాం. భారీ వర్షాల వల్ల నీటి పారుదల శాఖకు 45.13కోట్లు, రోడ్లు భవనాల శాఖకు 30కోట్లు, ట్రాన్స్‌కోకు 1.40కోట్లు మునిసిపాలిటీలకు 35కోట్లు, వ్యవసాయ శాఖకు ఐదు కోట్లు, వుద్యాన

తొరవ 14వ పేజీలో

దెబ్బతిన్న రోడ్లు - పేరుకొన్న చెత్త!



ఈ రోడ్డుపై పయనించేదెట్లా?

గతం వారం పదిరోజులుగా కురిసిన వర్షాలకు నెల్లూరు నగరంలో ఇప్పటికే బాగా దెబ్బతిని పోయిన రోడ్లు, మరింత ఛిద్రమై పోయాయి. దీంతో ఈ రోడ్లపై ద్విచక్ర వాహనదారులు, కార్లు, బస్సులు నడిపేవారు, చివరికి కాలి నడక నడిచేవారూ నానా పాట్లు పడాల్సి వస్తుంది. ఆత్మకూరు బస్టాండ్ దాటాక బోసుబొమ్మ, కనకమహల్, బాబు ఐస్‌క్రీమ్స్, న్యూటాకీస్, గాంధీబొమ్మ, విఆర్‌సి, మద్రాస్ బస్టాండ్, ఛత్తేఖానోపేట సెంటర్, మాగుంట విగ్రహం, బొల్లినేని హాస్పిటల్, ఆర్‌అండ్‌బి బంగ్లా, రాజరాజేశ్వరి దేవస్థానం, నిప్పో, వేదాయ పాళెం, అయ్యప్పగుడి సెంటర్లలో ట్రంకు రోడ్డు బాగా దెబ్బతినేసింది. ఆచారివీధి నుంచి ట్రంకురోడ్డులోకి వచ్చే అన్ని రోడ్లు ధ్వంసమయ్యి గుంటలు దర్శనమిస్తున్నాయి. అనిత హాల్, కలెక్టరేట్ ముఖద్వారం, వహాబ్‌పేట, కస్తూరిబా కళాక్షేత్రం వద్ద వర్షం వెలిసిన ఐదారు రోజులకు గాని నీళ్లు తగ్గక సెలయేరు మాదిరి రోడ్డు కనపడుతుంది. ఖరీదైన అపార్ట్‌మెంట్లుండే మాగుంట లే అవుట్‌లోనూ మెయిన్‌రోడ్ బాగా దెబ్బతినేసింది. మినీబైపాస్ అంతా గుంటలు పడిపోయింది. బృందావనం, పొగతోట్లోని అద్దరోడ్లు, విజయమహల్ గేటు నుంచి కళ్యాణి ఫిలిమ్స్ ఆఫీసు వరకు మెయిన్‌రోడ్డు బాగా దెబ్బతినేసింది.

తొరవ 14వ పేజీలో



మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

గృహోపకరణాలు, విద్యుత్పరికరాలు కొంటారు. భార్యా భర్తల మధ్య చిన్న చిన్న తగాదాలుంటాయి. వాహన మూలకంగా ధన వ్యయం. హితాత్పరిణామాలు ఏర్పడి కొన్ని ముఖ్యమైన పనులు సాధిస్తారు. ధన వ్యయం అధికం. నోటి రుచితో చిన్న చిన్న సమస్యలు ఎదురౌతాయి. సంతాన మూలకంగా కూడా అశాంతి వుంటుంది. వ్యాపారులు నూతన పథ కాల ద్వారా లాభార్జన చేస్తారు. పోటీలనెదుర్కొంటారు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

భాగస్వామ్యం కలసిరాదు. కలసి పనిచేసే వారు ఇబ్బందులకు గురిచేస్తారు. పొత్తికడుపు, గుహ్య ప్రదేశాల్లో రోగ బాధలుండవచ్చు. మధ్యవర్తులను, బ్రోకర్లని నమ్మవద్దు. సొంతంగానే అన్ని పనులు చేసుకపోవాలి. వివాహాది శుభకార్యాలు కలసి వస్తాయి. కళత్రానికి అనారోగ్య సూచనలు. సంతాన మూలక ఆనందం లభిస్తుంది. గృహ, వాహన మూలక ఖర్చులుంటాయి. సమాజంలో గొప్పవారి సాయం లభిస్తుంది.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

అప్పులు తీర్చేవారం. రావలసిన బాకీలు వసూలవుతాయి. నూతన మిత్రులు పరిచయమవుతారు. అడ్డంకులు వచ్చి ఆగిపోయిన పనులు ఒక కొలిక్కి వస్తాయి. సంతాన మూలక ఇబ్బందులు, అశాంతి వుంటుంది. కన్ను, గొంతు బాధలుండవచ్చు. వ్యాపారులకు అధిక లాభాలు అందుతాయి. సైవారి మెప్పులందుతాయి. రాజకీయులకు చాలా శుభకరమైన వారం. కోపావేశాలు రాకుండా చూసుకోండి.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

దైవదర్శనం, దైవప్రార్థనల్లో పాల్గొనండి. ఆందోళన మానసిక అశాంతి అధికం. దూర ప్రయాణావకాశాలు. ఆరోగ్యం జాగ్రత్త. హృదయానికి సంబంధించిన బాధలుంటాయి. మూర్ఖపు పట్టుదలలకు పోవద్దు. సోదరుల మధ్య గొడవలు రావచ్చు. అలసట అధికం. బంధువుల నిరాదరణకు గురౌతారు. అయినా వారి మధ్య రాజీంపు వుంటుంది. వ్యాపారులకు చాలా మంచి సమయం. ఎదురుచూడని లాభాలనార్జిస్తారు.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

రాజకీయులకు పలుకుబడి పెరుగుతుంది. ఇంతకు ముందు ఉంటున్న అలసట, నిస్పత్తువ తొలగిపోతుంది. రుతు పరమైన బాధలుంటాయి. ఇతరులకు సాయం చేయండి. కాని ఇతరులకు జామీను, షూరిటీలు ఇవ్వడం వంటి వాటి జోలికి పోవద్దు. సంతానమూలక సుఖశాంతులుంటాయి. ఆహార పదార్థాలు తీసుకోవడంలో జాగ్రత్త వహించండి. వ్యాపారులు తమ వ్యాపార విస్తరణకు ప్రణాళికలు వేస్తారు.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

మూర్ఖపు పట్టుదల వదలండి. ఇతరుల్ని అనుసరించి పోవడం మంచిది. ఆడంబరం ఆర్భాటంగా పనులు సాగుతాయి. ప్రముఖులతో సత్సంబంధాలు పెరుగుతాయి. సమాజంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. ధనాదాయం చక్కగా వుంటుంది. సంతానం వివాహ విషయంలో సంప్రదింపులు సాగుతాయి.డబ్బు కూడబెడతారు. శ్వాసకోశాలకు సంబంధించి బాధలుంటాయి. విరోధం పాటించిన బంధువులు స్నేహాన్ని ప్రదర్శిస్తారు.

వారఫలాలు

తేది 10-11-2007 నుంచి 16-11-2007 వరకు తులలో రవి, బుధులు; కన్యలో శుక్రుడు; మిథునంలో కుజుడు; వృశ్చికంలో గురువు; సింహంలో శని, కేతువులు; కుంభంలో రాహువు; తుల, వృశ్చిక, ధనుర్మకరాల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

10తేది కేదార గౌరీవ్రతం,
ఆకాశ దీపప్రారంభం.
14తేది నాగుల చవితి, నెహ్రూజయంతి.

శుభ ముహూర్తాలు

11తేది వృషభ లగ్నాన రాత్రి 6.00గం॥ల నుంచి 7.00గం॥ల వరకు
15తేది కన్యా లగ్నాన రాత్రి 2.30 గం॥ల నుంచి 3.30గం॥ల వరకు శుభ ముహూర్తాలున్నాయి.

నవంబర్ తిథులు

కార్తీక శుద్ధ


10	శని	పాడ్యమి	పూర్తిగా
11	ఆది	పాడ్యమి	ఉ.6.55గం.ల వ
12	సోమ	విదియ	ఉ.9.16గం.ల వ
13	మంగళ	తదియ	ఉ.11.24గం.ల వ
14	బుధ	చవితి	మ.1.15గం.ల వ
15	గురు	పంచమి	మ.2.43గం.ల వ
16	శుక్ర	షష్ఠి	సా.3.41గం.ల వ

పి.ఎం.గోపాలాచారి
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com




తుల
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ధనాదాయం బాగుంటుంది. తలపెట్టిన పనులన్నీ సులువుగా జరిపిపోతాయి. శత్రువులు అణిగి వుంటారు. మీకు ఎదురు చెప్పేవా రుండరు. దుబారాపెట్టి వుంటుంది. గృహనిర్మాణాది కార్యాలు చకచకగా సాగుతాయి. గౌరవ మర్యాదలు ఇనుమడిస్తాయి. నూతన వస్త్రాభరణాలు కొంటారు. ఆప్తులతో సంబంధించిన లావాదేవీలు మంచి పరిణామాలనందిస్తాయి. మిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఎన్నో రోజులుగా చేయాలనుకున్న పనులకు మిత్రులతో శ్రీకారం చుడతారు. సమస్యలు, ఆందోళన దూరమవుతాయి. ఊహించిన విధంగా ధనాదాయం వుంటుంది. సోదరులతో గొడవలు రావద్దు. పాత బాకీలు సులువుగా వసూలు కావు. తండ్రికి అనారోగ్యం తీవ్రతరమౌతుంది. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. వివిధ మార్గాల ద్వారా ధనాదాయం వుంటుంది. ముఖ్యమైన ఒప్పందాలు చేసుకొని లాభపడతారు.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

పనుల్లో దూసుకపోతారు. కుటుంబ సభ్యుల మధ్య వుంటూ వచ్చిన అభిప్రాయభేదాలు తొలగుతాయి. అధికారుల తోడ్పాటు వుంటుంది. సంతానం తమకిష్టమైన పనులు చేసి ఆనందింపజేస్తారు. ధనాదాయం బాగుంటుంది. నష్టాలు పూడ్చుకొంటారు. భూ, భవన, వాహన మూలకంగా లాభాలుంటాయి. వ్యాపారులు హితాత్పరిణామాల వల్ల అధిక లాభాలనార్జిస్తారు. నూతన సేవకుల వల్ల మంచి లాభాలుంటాయి.




మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

సమాజంలో, బంధువర్గంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కొందరు తమ సలహాకోరి వస్తారు. ధనాదాయం బాగుంటుంది. ఆరోగ్య విషయంలో, ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. బంధువులతో సర్దుబాటు ధోరణిని పెంచుకోవాలి. ప్రయాణాల వల్ల లాభాలుంటాయి. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. కోపావేశాలకు అవకాశముంటుంది. చిన్న చిన్న సమస్యలు వస్తూ పోతూ వుంటాయి. వ్యాపారులకు కొంత ఇబ్బందికరమైన వారం.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

మానసిక చింత అధికం. ధనాదాయం భాగుంటుంది. సంతాన సంబంధ విషయాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. దూరం నుండి శుభవార్తా శ్రవణం వుంటుంది. ఇతరుల సాయం లభిస్తుంది. అన్ని పనులు సులువుగా సాగవు. కోపావేశాలు అధికం. కళత్ర సంబంధం కొంత జటిలమవుతుంది. మిత్రుల విషయంలో ఆచితూచి అడుగేయండి. రాజకీయులు తమ పైవారిని విమర్శించడం మంచిది కాదు. వ్యాపారులకు యోగ్యమైన కాలం.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

సమాజంలో ప్రముఖుల సమాగమం ప్రయోజనకారి అవుతుంది. మీరు నమ్ముకున్న వారు తప్పక చేయందిస్తారు. బంధు మూలకంగా సమస్యలుండవచ్చు. కాని సమాజంలో ప్రతిష్ఠ ఇనుమడిస్తుంది. ధనాదాయం సాధారణంగా వుంటుంది. ఆధ్యాత్మిక ప్రముఖులను దర్శిస్తారు. యోగాదుల్లో పాల్గొంటారు. వ్యాపారులకు జాగ్రత్త అవసరం. లాభాలు పెరిగే అవకాశాలున్నాయి. గృహిణులు, విద్యార్థులకు సాధారణం.

పిల్లలపై వాస్తు, జ్యోతిష్ ప్రభావాలు!

వై.వి.అరుణాగిరిధర్ నెల్లూరు

* అబ్బాయి వయస్సు 9సంవత్సరాలు. ఈమధ్య చదువు మీద శ్రద్ధ లేదు. కోపం ఎక్కువ, పుట్టిన తేదీ వివరాలు పంపిస్తున్నాను.

వాయువ్యంలోని 'సంప్'ని వెంటనే తొలగించి, పై గదికి ఈశాన్య ద్వారాన్ని ఏర్పాటు చేయండి. 2007 డిసెంబరు వరకూ అబ్బాయికి 'కుజ' గ్రహ ప్రభావం ఎక్కువ. అంచేత 1-5 కారెట్ పగడం కుడి చిటికెన వ్రేలికి వేయండి.

కె.భార్గవిరెడ్డి హైదరాబాద్

* అమ్మాయికి 20 సంవత్సరాలు. విసుగ్గా కోపంగా వుంటుంది. సబ్జెక్టుల్లో మార్కులు చాలా తక్కువ. అదేమంటే తిరగబడుతుంది.

ఇంట్లో నైరుతి సెప్టిక్ ట్యాంకును తీసి వేయండి. వినాయక యంత్రాన్ని ఆమె గదిలో వుంచండి. రాహు గ్రహ నిష్క్రమణం జనవరి 2008కి జరుగుతుంది. ఈలోగా ఆమెకు 2కారెట్లు గోమేధికం కుడి సూర్యాంగుళీయానికి ధరింప జేయండి.

బి.వి.కుమార్ యాదవ్ చెన్నై

* వాడికి పిదప బుద్ధులు పుట్టాయి. అమ్మాయి, ప్రేమ అంటూ చదువును పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు.

జాతకం ప్రకారం 2008 ఏప్రిల్ వరకూ కేతు సంచారం వుంది. చంద్రుడి ప్రభావం జూలై వరకూ వుంది. అంచేత వైఢూర్యం, 1-5 కారెట్, ముత్యం 2కారెట్ ధరింప జేయండి. ఇంట్లో శక్తి యంత్రప్రతిష్ఠ చేయండి.

పి.వెంకటయ్య హిమాయత్‌నగర్

* అమావాస్య, పౌర్ణమి రోజుల్లో వాడు బయట గొడవలు తెస్తున్నాడు. ఆఫీసు నుండి కూడా ఆరోపణలు వస్తున్నాయి.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

మీరు వెంటనే ఇంటిలో వాయువ్యం డ్రైన్ పిట్‌ను మూసి వేయండి. చంద్రుడి ప్రభావం అబ్బాయిపై తీవ్రంగా వుంది. కుడి 'సూర్య' వ్రేలికి పగడం 'బుధ' వ్రేలికి ముత్యం ధరింప జేయండి. ఒక మారు సైకియాట్రిస్టును సంప్రదిస్తే మంచిది.

ఎస్. వెంకట్రావు తిరుపతి

* పెంచి పెద్ద చేసి విద్యా బుద్ధులు చెప్పించినా చివరికి ప్రేమించానంటూ అతడితో వెళ్లి పోయింది.

తండ్రిగా మీ ఆవేదన అర్థమయింది. యువతరంలో ఈ తొందర పాటు వల్లే భవిష్యత్తులో ఆపదలను కొని తెచ్చుకుంటున్నారు. మీ యింట్లో ఆగ్నేయ ద్వారాలు, అంగట్లో కొన్ని యంత్రాలు ఈ దుస్థితికి కారణం.

సి.లలితానీలేష్ చిత్తూరు

* మా పిల్లవాడు సాధారణ తెలివితేటల వాడు. చదువులో ఉన్నతికి వాస్తు సూచనలు చెప్పండి.

గదిలో తూర్పు, ఉత్తరాలు తిరిగి చదువుకొనేలా ఏర్పాటు చేయండి. కుడి చిటికెన వ్రేలికి మరకతం 1 కారెట్ వేయండి. గదిలో నైరుతిలో తులసి కుండీని ఉంచండి. లక్ష్మీవాస్తు యంత్రాన్ని దక్షిణ గోడకు అమర్చండి. ఫలితం వుంటుంది.

జి.వి.ఆర్ కావలి

* అమ్మాయికి ఈ మధ్యే ఉద్యోగం వచ్చింది. పెళ్లి సంబంధాలు వస్తూ పోతున్నాయి. ఒక్కటీ కుదరడం లేదు.

జాతకం పరిశీలించాను. అమ్మాయికి 2008 ఆగస్టు తర్వాత వివాహ యోగం వుంది. ఇంట్లో లక్ష్మీకృత వాస్తు యంత్రాన్ని ఉంచండి. ఆమె ఎడమ చిటికెన వ్రేలికి 'నీలం' 1-5 కారెట్ ధరించాలి. ఫలితం వుంటుంది.

కవిత

"దీపోత్సవం"

అంధకారం ప్రగతికి నిరోధకం
అనంత వెలుగు అభ్యుదయ పతాకం
అందుకే ఆనంద దీపోత్సవం
ఏటేట జరుపుకునే విజయోత్సవం -
చిన్నబిడ్డ చిరునవ్వులో దీపం
సంధ్య దీపకాంతిలో ఓ రూపం
దీపం జీవానికి అచ్చు ప్రతిరూపం
పాప పంకిల జీవితానికో శాపం -
స్నానాలు సరికొత్త వస్త్రాలు, శాస్త్రాలు
వరుసలో దీపాల కిరణాల వెలుగులు
సరస సల్లాపాల సరికొత్త జంటలు
కన్నవారి కళ్ల నిండుగా స్వప్నాలు -
రైతులా కడగండ్లు తీరాలనీ
చేనేత కార్మికులు నవ్వాలనీ
శ్రామికుల స్వేదమే గెలవాలనీ
పసి పాప మిసిమితో వెలగాలనీ -
మనిషి మనిషిలోని మనసు ప్రక్షాళన
విజ్ఞాన సర్వస్వ భావ పరిరక్షణ
చిగురించు చిన్నారి భావిసిరి ఆశలు
మానవుని మురిపించు దీపాల శ్వాసలు -
విజయాల హారతీ దీపాల తోరణం
విష్ణుచక్రాలు దుష్కృత్యాలపై రణం
గెలుపు సంకేతం ఈ దీపావళి
స్వాగతం అంటోంది ఈ మానవాళి -

-జయంపు కృష్ణ

చెరకు రైతుల చేదు బ్రతుకులు!

జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీల పని తీరు, పర్యవేక్షణ, చెరకు రైతుల సంక్షేమానికి కృషి చేయాల్సిన అసిస్టెంటు కేన్ కమీషనర్ కార్యాలయం అవినీతి నిలయమయ్యింది.

రైతులు పండించిన చెరకును ఆయా గ్రామాల పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీలకు సరఫరా చేయడం, రైతులకు ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన చెరకు ధరను నిర్ణయించడం, చెరకు దిగుబడికి సంబంధించి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం అసిస్టెంటు కేన్ కమీషనర్ కార్యాలయం ముఖ్య వుద్దేశం. దీనికోసం అసిస్టెంటు కమీషనర్‌తో పాటు కేన్ రెగ్యులేటరి ఇన్స్‌పెక్టర్‌ను కూడా ప్రభుత్వం నియమించింది.

జిల్లాలో మొత్తం మూడు షుగర్ ఫ్యాక్టరీలు వున్నాయి. వీటిలో ఒకటి సహకారరంగంలో నడుస్తుంది. మిగిలిన రెండు ప్రయివేటు వ్యక్తులు నడుపుతున్నారు.

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో సుమారు 4,500 హెక్టార్లు, పొదలకూరు షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో 3,250 హెక్టార్లు, నాయుడుపేట షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో 3,750 హెక్టార్లలో రైతులు చెరకు సాగుచేస్తున్నారు. మూడు ఫ్యాక్టరీలలో కలిపి రోజుకు 2వేల నుంచి 3వేల టన్నుల చెరకు వినియోగిస్తున్నారు. రైతులు సరఫరా చేసే చెరకుకు 14 రోజులలోపారి ఆయా షుగర్ ఫ్యాక్టరీలు నగదు చెల్లించాలి. అదేవిధంగా టన్ను చెరకు 60 రూపాయలు వంతున ప్రభుత్వానికి పన్ను రూపేణా చెల్లించాల్సి వుంటుంది.



నెల్లూరులోని కేన్ రెగ్యులేషన్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం.

నగదు చెల్లించడంలో ఫ్యాక్టరీల యాజమాన్యం జాప్యం చేస్తే 15శాతం వడ్డీ కూడా చెల్లించాలన్న నిబంధన కూడా వుంది. షుగర్ ఫ్యాక్టరీల యాజమాన్యాలకు అనుసంధాన కర్తగా అసిస్టెంటు కేన్ కమీషనర్ వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించాల్సి వుంటుంది.

అయితే ఈ కార్యాలయం అధికారి గాని, ఇన్స్‌పెక్టర్లు గాని సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో చెరకు సరఫరా చేసిన రైతులకు సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు షుగర్ ఫ్యాక్టరీల యాజమాన్యాల నుంచి వేలాది రూపాయలు లంచాలు తీసుకొంటూ చెరకు రైతుల సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదు.

రైతుల సంక్షేమం కోసం ఈ శాఖ ఆధ్వర్యంలో చెరకు అభివృద్ధి మండలి ఏర్పాటవుతుంది. ఈ చెరకు అభివృద్ధి మండలిలో ఒక ఛైర్మన్, ఇద్దరు డైరెక్టర్లు, షుగర్ ఫ్యాక్టరీల జనరల్ మేనేజర్లు, రైతులు సభ్యులుగా వుంటారు.

రైతులు సరఫరా చేసే చెరకులో టన్నుకు రెండు రూపాయలు వంతున చెరకు అభివృద్ధి మండలికి జమచేస్తే, అదే మొత్తాన్ని చెరకు దిగుమతి చేసుకొన్న షుగర్ ఫ్యాక్టరీలు జమ చేస్తాయి. ఈ విధంగా ప్రతి సంవత్సరం సుమారు 25 నుంచి 30 లక్షల రూపాయల మేర చెరకు అభివృద్ధి మండలికి జమ అవుతుంటాయి. ఈ నిధులను రైతు సదస్సులు, ఇతర జిల్లాలో చెరకు తోటలను పరిశీలించేందుకు వెళ్లి పర్యటనలకు వినియోగించారు.

ఈ మండలికి ఛైర్మన్‌ను, ప్రభుత్వం నామినేట్ చేయగా మిగిలిన డైరెక్టర్లను ఛైర్మన్ ఎంపిక చేసుకొంటారు. పేరుకు చెరకు అభివృద్ధి మండలిగా వున్న కార్యక్రమాలన్నీ రాజకీయపరంగా జరుగుతుంటాయి. మండలికి జమ అయిన నిధులను ఖర్చుచేసే అధికారం అసిస్టెంటు కేన్ కమీషనర్‌కు ప్రభుత్వం అప్పగించింది.


అసిస్టెంటు కేన్ కమీషనర్ చెరకు అభివృద్ధి మండలి ఛైర్మన్ ఒకే మాటపై వుంటూ రైతుల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన నిధులను స్వంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి అభివృద్ధి మండలికి ఎటువంటి నిధులు విడుదల చేయకపోవడంతో ప్రభుత్వం కూడా నిధుల వినియోగం గురించి పట్టించుకోవడం లేదు. ఛైర్మన్, అసిస్టెంటు కమీషనర్

తొరవ 14వ పేజీలో

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

విసుగులేని వియ్యాలవారి కయ్యాలు!

గతంలో సూపర్‌హిట్ అయిన 'వియ్యాల వారి కయ్యాలు' చిత్రాన్ని స్టైల్, ఎవడిగోలవాడిదే చిత్రాలను తీసిన లగడపాటి శ్రీధర్ పాత పేరుతోనే పునర్నిర్మించాడు. పేరుకు తగ్గట్టు ఈ చిత్రంలో వియ్యాల వారి కయ్యాలు తక్కువ. ఫ్యాక్షన్ తాలూకు గొడవలే ఎక్కువ. తెలుగు పరిశ్రమలో ఒక పథకం ప్రకారం తొక్కేసిన హీరో ఉదయ్ కిరణ్‌కు వియ్యాల వారి కయ్యాలు చిత్రం మళ్లీ ఊపిరి పోసిందనాలి. ఈ చిత్రంలో స్క్రీన్‌ప్లేను రాబిన్ హెన్రీ చేతవ్రాయించారు. ఆయన హీరోయిజం, హీరోయిన్ అందాల ప్రదర్శన, ఫైట్స్, డైలాగులు, ఆవేశాలు, ఫ్యామిలీ డ్రామా, సెంటిమెంట్, పాటలు, సంగీతం అన్నింటిపై దృష్టి నిలిపారు. కానీ రెండున్నర గంట సినిమాలో అన్ని హంగులు పెట్టడంలో అక్కడక్కడా లోటుపాట్లు జరిగినా విసుగులేకుండా వియ్యాల వారి కయ్యాలు చిత్రాన్ని చూడొచ్చు. ఈ చిత్రానికి సాయినాథ్ వ్రాసిన మాటలు ప్రాణం పోశాయి. సీనియర్ పాటల రచయిత అయిన సాయినాథ్ కలం కొన్ని చోట్ల అదుపు తప్పింది. తెలంగాణా వస్తే కోస్తా... రాయలసీమ వస్తాయి, చరిత్రలో ప్రేమికులని చంపారు... ప్రేమను చంపలేదు..., వార్తావత్రికలు; చెత్త కాగితాలు, ఇష్టం వచ్చినట్టు వ్రాస్తాయి, సీమలో కారం ఎక్కువే... మమకారం ఎక్కువే అలరింపజేస్తాయి, అలా చూడకు పెళ్లి కాకుండానే తండ్రి అవుతాడు, ఏరా.... ఏంతక్కువ.... నా షేపు చూడు, ఎక్కితే పంచ కళ్యాణినే ఎక్కాలి, రాయల సీమలోని నాటు మాట దొబ్బుదానా; కుటుంబ సమేతంగా ఈ చిత్రానికి వెళ్లిన వారిని బాధ పెడతాయి. ఐఎఎస్ అధికారుల సంపాదన, ఎలక్ట్రానిక్ ఛానళ్ల ప్రత్యక్ష వార్తా ప్రసారాలపై పెట్టిన సెటైర్లు బాగున్నాయి.



'వియ్యాల వారి కయ్యాలు' చిత్రంలో ఉదయ్‌కిరణ్, నేహాఝుల్కా.

రమణగోగుల ఈ చిత్రంలో 'సూర్యుడి సరే అన్నాడే' చరణంతో సాగే పాట మినహా హేయ్ సుందర, ఇదే... ఇదే వయసు పరిచయం పాటలకు తన కిష్టమైన వెస్టర్న్ సంగీతాన్ని సమకూర్చాడు. ఐటెంసాంగ్ 'ముద్దుగా యమగా నచ్చావో'కు సమకూర్చిన ఫాస్ట్‌బీట్ మాత్రం వర్క్ అవుట్ అయ్యింది. అజయ్ విన్సెంట్ కెమెరాతో అద్భుతాలు సృష్టిస్తాడు. కానీ ఈచిత్రంలో విదేశాల్లో చిత్రీకరించిన పాటలకు ఆయన లైటింగ్ సెట్టింగ్ సరిగాలేదు. రామ్-లక్ష్మణ్‌లు ఫీలింగ్ ఈ చిత్రంలో ఎక్కడా కనపడకుండా తనవంతు బాధ్యతను సక్రమంగా నెరవేర్చాడు. ఈ చిత్రం ప్రారంభంలో సూపర్‌స్టార్ కృష్ణ తెరపై కనపడి వియ్యాల వారి కయ్యాల గూర్చి చెప్పే వుపోద్ఘాతం పెద్దగా అలరించలేదు.

ఇక చిత్రకథలోకి వెళ్తే జడ్డి పద్మనాభం (సాయాజి షిండే) కుమారుడు వంశీ (ఉదయ్‌కిరణ్) హైదరాబాద్‌లో బ్యూటీపార్లర్ నిర్వహిస్తుంటాడు. రోడ్డుపై అల్లరి మూకలు చేసే గొడవ నుంచి నందిని (నేహాఝుల్కా)ను రక్షిస్తాడు. దీంతో ఆమె వంశీపై మనసు పారేసుకొంటుంది. అతని కోసం స్నేహితురాళ్ల సహాయంతో అన్వేషణ మొదలుపెట్టి, ఆచూకీ తీస్తుంది. అనంతరం అతన్ని ప్రేమించమంటూ వెంట పడుతుంది. నందిని నుంచి తప్పించుకోను దేవాలయానికి రమ్మని చెప్పే వంశీ అక్కడ ఆమెకు తాళికట్టను సిద్ధమవుతాడు. ఆ సమయంలో నందిని వెనక్కుతగ్గి చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన పెద్దల అనుమతి పొంది ఒక్కటి కావాలన్నది తన ఆశయమంటూ వంశీని రాయలసీమలోని తన స్వగ్రామం కొలిమిగుంటకు రమ్మంటుంది. నందిని సోదరుడు భూపతి నాయుడు (శ్రీహరి) ఫ్యాక్షనిస్ట్. కొలిమిగుంటలో అతనికి వెంగళరెడ్డి (జయప్రకాష్‌రెడ్డి) మనుషులకు నిత్యం గొడవలు జరుగుతుంటాయి. ఈ సమయంలో అక్కడకు వెళ్లిన వంశీ రెండు దుర్ఘటనల నుంచి భూపతి నాయుడుని కాపాడి అతని మనసులో స్థానం సంపాదిస్తాడు. దీంతో అతను వంశీకి, నందినిని యిచ్చి పెళ్లి చేయను ముందుకు వస్తాడు.

ఈ సమయంలోనే మరో కిరికిరి మొదలవుతుంది. వంశీ తండ్రి జడ్డి పద్మ

తొరవ 14వ పేజీలో



నాకో బాయ్ ఫ్రెండ్ కావాలి!

ఆడుతూ, పాడుతూ జీవితాన్ని ఆస్వాదించే వయసులో స్వామి వివేకానంద బోధనల్ని చదువుతుంది ఉంగరాల జుట్టు సుందరి కంగనా రనౌత్. ఈ విషయమై మాట్లాడుతూ వివేకానంద పుస్తకాల ద్వారా ఫలవంతమైన జీవితాన్ని ఎలా గడపాలో తెలుసుకుంటున్నా. రెడీమేడ్, మసాలా ఫుడ్స్‌కు దూరంగా వుండాలనీ, బాయ్ ఫ్రెండ్ కావాలనే ఆలోచనే దూరంగా పెట్టానంటోందామె. అనురాగ్ బసు తీసిన లైఫ్ ఇన్ ఎ మెట్రో సినిమాలో తన పాత్రకు తనే గొంతునివ్వడం ఆమెకు సంతృప్తి కలిగించిందట. మెట్రో చిత్రంలో ఆమె మరీ వయసెక్కువ వ్యక్తితో సంబంధం పెట్టుకొంటుంది. నిజజీవితంలో మాత్రం అటువంటి వాటికి చోటు లేదనేది ఆమె మాట. మధ్య వయసు మగాళ్లతో సంబంధం పెట్టుకొన్నానని నామీద జరుగుతున్న ప్రచారం మరీ అసహ్యంగా వుంది. ఒక వేళ నాకు బాయ్‌ఫ్రెండ్ అంటూ వుంటే అతను నా వయసుకు తగ్గవాడే వుంటాడు గానీ, మరీ పెద్దోడై వుండడంది కంగనా.

దీపముండగానే చక్కబెట్టుకోవాలి



యమదొంగ హిట్‌తో హిట్ లిస్ట్‌లో చేరిన హీరోయిన్ ప్రియమణి, ఇక గ్లామర్, ఎక్స్‌పోజింగ్ సినిమాల్లోనే నటిస్తానంటూ రేటు విపరీతంగా పెంచేసింది. ఈ విషయాన్ని ప్రియమణి దగ్గర ప్రస్తావిస్తే, మొదట్లో సినిమా ఛాన్స్‌లు రావడమే చాలనుకొని, పల్లెటూరి అమ్మాయిగానూ, సంసార పక్షంగా వుండే ఫ్యామిలీ లేడిగానూ నటించిన మాట వాస్తవమే. ఆ పాత్రల్లోనే నటిస్తుంటే అదే బ్రాండ్ పడిపోతుంది. అందువల్ల ప్రస్తుతం మోడరన్ డ్రస్సులు వేసుకొని గ్లామర్ హీరోయిన్‌గానే చేయాలని నిర్ణయించుకొన్నాను. నేను అందంగా, మంచి పర్సనాలిటీతో వున్నాను కాబట్టే నన్నందరూ ఇష్టపడుతున్నారు. దీనికి గ్లామర్ తోడైతే మరింత ఆకర్షణీయంగా వుంటాను. నేను పారితోషికం ఎక్కువగా డిమాండ్ చేస్తున్నమాట వాస్తవమే. సినిమా ఎప్పుడూ శాశ్వతం కాదు. అందులోనూ హీరోయిన్లకు స్టార్‌డమ్ అస్సలు శాశ్వతం కాదు. అందుకే అవకాశం వున్నప్పుడే సంపాదించు కోవాలనేది తెలివైన వారి లక్షణం. నేనూ అదే చేస్తున్నానంది ప్రియమణి.

శీజకు బోలెడంత ఆస్తి



మెగాస్టార్ చిరంజీవి కుమార్తె శ్రీజ ప్రేమపెళ్లి వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇది ఇలా వుండగా శ్రీజ పేరిట పలు కంపెనీలలో షేర్లు వున్నాయట. తన పేరు మీద భారీగా ఆస్తులున్నాయని శ్రీజకు తెలుసట. అందుకే ఆమె ధైర్యంగా ఇంటి నుంచి బయటకు వెళ్లి పోయిందంటున్నారు. చిన్న కుమార్తెపై అపారమైన ప్రేమవున్న చిరంజీవి... కూతురి పేరిట లెక్కలేనన్ని ఆస్తులు కొనడమే ఆయన చేసిన తప్పేమోనని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. శ్రీజ పెళ్లి చేసుకొన్నాక ప్రదర్శిస్తున్న ధైర్యానికి తన పేరిట ఆస్తులున్నాయనే ధీమానే కారణమని చిరంజీవి సన్నిహిత వర్గాల కథనం. నిదానంగా ఈ ఆస్తుల వ్యవహారాలు బయటపడొచ్చు.

బిపాసనా... మజాకానా?



ప్రేక్షకులకు కొంగ్రొత్తగా కనపడాలని బెంగాలీ భామ, బాలీవుడ్ హీరోయిన్ బిపాసబసు తపితపా లాడుతుంటుంది. ప్రతి చిత్రానికి శరీరాకృతితో పాటు హెయిర్ స్టైల్స్‌లో కూడా మార్పులు చేయించుకొనే బిపాస, గోల్ చిత్రంలో మరింత సైనిధ్యభరితంగా దర్శనమివ్వనుంది. ఈ చిత్రంలో ఆమె చాలా కొత్తగా వుందని ఎంతో మంది బాలీవుడ్ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపించారు. బిపాసాకు గోల్ చిత్రంలో ఎక్కువ ప్రాధాన్యత లేకపోయినప్పటికీ ఆ చిత్రంలో ఆమె నటించడానికి కారణముంది. పూర్తిగా ముగబారి అథ్లెటిక ఫుట్‌బాల్ అంటే బిపాస ప్రియుడు జాన్‌అబ్రహాంకు ఇష్టమట. జాన్‌కు అత్యంత ఇష్టమైన క్రీడపై చిత్రకథ ఆధారపడి వుండడం వల్లే దీనిలో నటించడాన్ని ఒప్పుకొన్నా నంటుంది. బిపాసను మంచి ప్రేయసని అంటారా?

క్లాస్‌మేట్‌తో కమలిని

కీర్తిరెడ్డి, సుమంత్‌ల వైవాహిక జీవితం చాలా తక్కువ కాలంలోనే ముగిసింది. దీంతో సుమంత్ 'గోదావరి' చిత్రంలో తన సరసన నటించిన కమలిని ముఖర్జీతో ప్రేమాయణం సాగించాడు. అయితే ఇటీవల కాలంలో వీరిద్దరి మధ్య వచ్చిన కలతల కారణంగా కమలినీ ముఖర్జీ, సుమంత్‌లు విడిపోయారట. దీనికి బలమైన కారణాలేంటో తెలియనప్పటికీ ఈమధ్య కమలినీ ఓ బెంగాలీ యువకుడితో చెట్టా పట్టాలేసుకొని తిరుగుతుంది. అయితే ఈ యువకుడు కమలినికి చిన్నతనం నుండే పరిచయమట. ఈ సంబంధం పట్ల కమలిని తల్లి కూడా అంగీకారం తెలపడంతో కమలిని పెళ్లిబాజా త్వరలోనే మ్రోగనుంది.



ఖంగుతిన్న మోహన్‌బాబు



తెలుగు పరిశ్రమలో వివాదాస్పద నటుడు మోహన్‌బాబు. అటువంటి నటుడే ఖంగుతిని, గమ్ముగుండాల్సిన విషయం బయట పడింది. యమదొంగ చిత్రం ద్వారా హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయమైన మమతా మోహన్‌దాస్ చిత్ర పరిశ్రమకు కొత్త కావడంతో ఇక్కడి మనుషుల స్వభావాల గూర్చి ఆమెకు తెలియదు. యమదొంగ షూటింగ్‌లో ఆమె మోహన్‌బాబును పట్టుకొని అంకుల్ అందట. ఇప్పటి వరకు మోహన్‌బాబుతో కలసి పనిచేసిన ఏ హీరోయిన్ కూడా అతడిని అంకుల్ అనలేదట. అయితే మొదటి సారిగా మమతా ఆయన్ను అలా అనడంతో మోహన్‌బాబుకు కోపం వచ్చినా, కొత్త కదా అని వదిలేశాడట. మమతా హీరో నితిన్‌ను చాక్లెట్ బాయ్ అనడం వివాదాస్పదమైంది. ఈ మధ్యే తాను యువకుడిలా తయారయ్యానని నితిన్ చెప్పుకొన్నాడు. ఈ దశలో మమతా వ్యాఖ్యలు కలకలం రేపాయి.




పరువు తీస్తున్న హీరోయిన్లు



ఇటీవల కాలంలో తెలుగు హీరోయిన్లు పొట్టిగౌన్లు వేసుకొని సినిమా ఫంక్షన్లకు వస్తున్నారు. ఇక్కడ కాలు మీద కాలేసుకొని భంగిమలు మారుస్తూ ఫోటోగ్రాఫర్లకు పోజులిస్తున్నారు. త్రిష, టబు, ఆర్తి అగర్వాల్, ప్రియమణి, రీమాసేన్, కాజోల్, సుస్మిత పబ్లిక్ ఫంక్షన్లకు ఈ విధంగా హాజరుకావడం చూస్తుంటే ఈ సంస్కృతి ఎటు దారి తీస్తుందోనన్న భయం కలుగక మానదు. పేరు వ్రాయను ఇష్టపడని హీరోయిన్ తామీ విధంగా పొట్టి గౌన్లు ధరించడానికి హాలీవుడ్ నటి, బేసిక్ ఇన్‌స్టింక్ ఫేమ్ షరోన్‌స్టోన్ ఆదర్శమంది. సినీ పెద్దలెవరైనా పూనుకొని పబ్లిక్ ఫంక్షన్ల విషయంలో డ్రెస్ కోడ్ లాంటిదేదైనా ప్రకటిస్తే బాగుంటుంది. దాసరి నారాయణరావు లాంటి వారు దీనికి పూనుకోవాలంటున్నారు. లేకుంటే చీప్ పాపులారిటీ కోసం మన హీరోయిన్లు దిగజారుతారు.





ముఖ్యమంత్రి పర్యటనలో అధికార దర్పం!

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 1వ తేదీ నెల్లూరు పర్యటనకు వచ్చారు. వచ్చే ముందు భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన గ్రామాలను హెలికాప్టర్ నుంచి ఏరియల్ సర్వే చేశారు.

అనంతరం నెల్లూరు నగరంలోని మన్సూర్ నగర్, ఖుద్దూస్ నగర్‌లను సందర్శించారు. ఈ రెండు కాలనీలు వర్షపు నీటితో నిండిపోయి, ప్రజలు బయటకు రాలేని పరిస్థితిలో వుండిపోయారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా బాధితులకు సహాయం అందుతుందని ఆశించినప్పటికీ, చివరకు నిరాశే మిగిలింది. వాహనంలో నుంచి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి రోడ్డుపై నిల్చొని రెండు నిమిషాలు మాట్లాడి ముందుకు దూసుకెళ్లారు.

పెరేడ్ గ్రౌండ్స్‌లోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో వరద పరిస్థితి, సహాయక చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలు వరద ముంపుకు గురై 18మంది ప్రాణాలు కోల్పోయారు. సహాయక చర్యలు చేపట్టడంలో అధికారులు, ఎమ్మెల్యేల నిర్లక్ష్యం కొట్టచ్చినట్లుగా కనపడినప్పటికీ ముఖ్యమంత్రి అధికారులను అభినందించడం ఆశ్చర్యం కలిగించింది.

సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కూడా ముఖ్యమంత్రి వద్ద చీవాట్లు తప్పవని భావించారు. అయితే లోపల పరిస్థితి అందుకు భిన్నంగా వారితో వ్యవహరించడం, ముఖ్యమంత్రి అధికారులను అభినందిస్తున్నట్లు ప్రకటించడంతో అధికారుల్లో ఒక్కసారిగా సంతోషం వెల్లివిరిసింది.

అప్పటి వరకు సహాయక చర్యల్లో లోపాలకే పెద్దపీట వేసిన అధికారులను సీఎం అభినందించడంతో వెల్లడైన రూటులో ఒకరి నొకరు చర్చించుకోవడం కనిపించింది. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి సహా పలువురు సీఎం అధికారులను అభినందించినట్లు తెలిసింది. అధికారులను సమావేశంలో అభినందించకుంటే సహాయక చర్యలు చేపట్టలేమన్న భావనతో ఆనం బ్రదర్స్ ముఖ్యమంత్రికి ఈ సలహా ఇచ్చినట్లుంది.

సమీక్షా సమావేశం అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి అధికారులు బాగా పనిచేశారని ముఖ్యమంత్రి కితాబిచ్చారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలందరూ పాల్గొన్నప్పటికీ ఆనం బ్రదర్స్ హవానే కొనసాగింది.

ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి నిర్ణయించిన సమయానికంటే అరగంట ముందుగా నెల్లూరుకు చేరుకున్నారు. పోలీస్ గ్రౌండ్స్‌లో హెలికాప్టర్ దిగే సమయానికి సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి తప్ప ఏ ప్రజా ప్రతినిధి కూడా

తొలవ 14వ పేజీలో

చంద్రబాబు హృదయపూర్వక పరామర్శ!



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు 3వ తేదీ జిల్లాలోని వరద ముంపు గ్రామాలలో పర్యటించారు.

బోగోలు మండలంలోని సముద్ర తీరప్రాంత గ్రామాలు, నెల్లూరు నగరంలోని మన్సూర్‌నగర్, ఖుద్దూస్‌నగర్, నాయుడుపేట ప్రాంతాలలో పర్యటించారు. బోగోలు మండలంలోని కపురాళ్ల తిప్పకు నంద్యాల నుంచి హెలికాప్టర్‌లో చేరుకున్న చంద్రబాబు అక్కడ నుంచి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇతర నాయకులతో కలిసి జువ్వలదిన్నె, వెంకటేశ్వరపాళెం, బంగారుపాళెం, తాటిచెట్లపాళెం గ్రామాలలో పర్యటించి వరద పరిస్థితి, సహాయక చర్యల గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

జల దిగ్బంధనంలో గ్రామాలున్నా రోడ్డుపై నీరు పారుతున్నప్పటికీ లెక్క చేయకుండా బాధితుల దగ్గరకు బాబు వెళ్లారు. తిప్పకు సమీపంలో గండి పడిన కోవూరుపల్లి చెరువును పరిశీలించారు. గండి పూడ్చేందుకు వినియోగించిన ఇసుక బస్తాలను విప్పదీసి అందులో ఇసుక బదులు నాసిరకం ఎర్రమట్టి వుండడాన్ని గుర్తించి అధికారుల వైఫల్యాన్ని ఎత్తిచూపారు.

చంద్రబాబు పర్యటనలో తీరప్రాంత గ్రామాల ప్రజలు, అందని సహాయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రారంభం దగ్గర నుంచి పర్యటన ముగిసే వరకు దారిపొడవునా ప్రజలు చంద్రబాబు కోసం ఎదురు చూశారు.

ముంపు గ్రామాల ప్రజలకు సహాయం అందించడంలో ప్రభుత్వంతో పాటు జిల్లా కలెక్టర్ రవిచంద్ర పూర్తిగా విఫలం చెందారని చంద్రబాబు విమర్శించారు. గ్రామాలను వరద నీరు చుట్టుముట్టి జన జీవనం స్థంభించి

తొలవ 14వ పేజీలో

సరదా ప్రయాణానికి ఎస్‌విజి టూర్స్ & ట్రావెల్స్!



నిత్యం ఉద్యోగ, వ్యాపారాల్లో తలమునకలై వుంటూ, యాంత్రికంగా జీవనం సాగించే వారు సెలవు దినాల్లో కుటుంబ సభ్యులతో కలసి విహార యాత్రలు, వినోద యాత్రలకు పోవాలనుకొంటారు. కానీ సరైన వాహన సౌకర్యం లేక పోవడం, మార్గం తెలియక పోవడం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుందని, పుణ్యక్షేత్రాలు చూడాలని వున్నా ఆ ఆలోచనను విరమించుకొంటుంటారు. జిల్లా వాసులకు అలాంటి ఇబ్బందులను తొలగించి వారు కోరుకొన్న ప్రాంతాలకు తీసుకెళ్లి దర్శనీయ స్థలాలను చూపించేందుకు ఏర్పాటయింది ఎస్‌విజి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రముఖ లిక్కర్ వ్యాపారి తోట మనోహర్ దీనిని నిర్వహిస్తున్నారు. నెల్లూరు టౌన్‌లోని రంగనాథ స్వామి ఆలయంతో పాటు చుట్టుపక్కల వున్న జొన్నవాడ, పెంచలకోన, నరసింహకొండ, కసుమూరు, కొత్తకోడూరు బీచ్, మైపాడు, సోమశిల, నేలపట్టు, గొలగమూడి, రామతీర్థం, ప్రభగిరిపట్నం, ఎఎస్‌పేట, నర్రవాడ, ఉదయగిరి, కండలేరు డ్యాం, తుమ్మగుంట, కృష్ణాపట్నం, సూళ్లూరుపేట తదితర ప్రాంతాలకు సందర్శకులను తీసుకొని వెళ్తారు. జిల్లాలో తిరిగే ప్రాంతాలను బట్టి 12 గంటల ప్యాకేజీని ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు టూర్ వుంటుంది. ఇతర జిల్లాలోని పుణ్యక్షేత్రాలైన కాణిపాకం, తిరుమల, శ్రీశైలం, భద్రాచలం, సింహాచలం, మహాబలిపురం, కంచి, ఏలూరు మహాలక్ష్మి ఆలయం తదితర క్షేత్రాలను దర్శించే వారి కోసం 48 గంటల ప్యాకేజీని నెలకొల్పారు. ఇది శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి ఆదివారం రాత్రి 10 గంటల వరకు వుంటుంది. 12 గంటల ప్యాకేజి నెలలో మూడు ఆదివారాలు, 48 గంటల ప్యాకేజీని ప్రతినెల రెండవ శని, ఆదివారాలు నిర్వహిస్తారు. కస్తూరిదేవి స్కూలు ఎదురుగా ప్రారంభించిన ఎస్‌విజి టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా జిల్లాలోని పుణ్యక్షేత్రాలతో పాటు బయటి జిల్లాలలోని దర్శనీయ స్థలాలను సందర్శించవచ్చు.



చంద్రబాబు సభలు

మొదటి పేజీ కొరవ

ఆంధ్రజ్యోతి ప్రముఖంగా ప్రచురించడంతో ముఖ్యమంత్రి కూడా తలెత్తి పడ్డాడు. అది చాలా చిన్న కూవలి అని; రెండు మూడే వేల మంది కూడా పట్టరని; పైగా సాయంత్రం సమయంలో బస్సులకోసం ఎదురుచూసే వారితోనే కిటకిటలాడుతుందని; అక్కడ సభ జరిపే, వేలమంది పొర్లబడి వచ్చారని పత్రికలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని వివరణ ఇస్తున్నాడు ముఖ్యమంత్రి. తనను కలవడానికి వచ్చే ఎమ్మెల్యేలకు అది పనిగా ఈ మాటలు చెప్పున్నారాయన. ఆ ఫోటోలు, ప్రచారం చూసి చంద్రబాబు ఇమేజ్ పెరిగిపోయిందని కాంగ్రెస్ వాదులెక్కడా భీతిల్లకుండా నివారించడానికి ప్రయత్నం చేస్తున్నారాయన.

అయితే తెలుగుదేశం నేతలు, కార్యకర్తలకు మాత్రం ఈ వార్తలు వెయ్యేనుగుల బలాన్ని ఇస్తున్నాయి. ఎన్నికలలో ఓడిపోయి మూడేళ్లు గడిచినా తమ నాయకుడికి క్రెడిట్ రేటింగ్ పెరగలేదని; వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపట్ల జనంలో రోజురోజుకు పెరిగిపోతున్నదని; ఆయన ఇస్తున్న పించన్లు, ఇల్లు, అప్పులు, కరెంట్ వంటి వరాలకు జనం ముగ్ధులై ఉన్నారని; ఇదేపరిస్థితి కొనసాగితే, రేపటి ఎన్నికలలో కూడా తెలుగుదేశానికి ఓటమి తప్పదని దిగులుపడి ఉండిన పచ్చచొక్కా దళానికి ఒక్కసారిగా ఎక్కడలేని ధైర్యం వచ్చింది. ఆత్మవిశ్వాసం ఇనుమడించింది.

ఇంతకూ చంద్రబాబు సభలకు హాజరయ్యే జనసంఖ్య ఎందుకు పెరిగినట్లు అన్న ప్రశ్నకు ఎవరి దగ్గరా సమాధానం లేదు. ఆయన పట్ల కొత్తగా విశ్వాసం పెరిగిందనడానికి కానీ, వైఎస్ పట్ల తరగడానికి కానీ ప్రత్యేక కారణాలంటూ ఏవీ లేకపోవడం అందుకు కారణం. ఇప్పటి వరకు ఇస్తున్న సహాయాలే కాకుండా, కొత్తగా రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు లక్షకోట్ల రుణాలవంటి ఆకర్షణీయ పథకాలు చాలానే ప్రకటించాడు వైఎస్. రెండు రూపాయల కిలో బియ్యం తప్ప చంద్రబాబు కొత్తగా చెప్పింది ఏదీలేదు.

ఏడాదిన్నర ముందే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొనడంతో ప్రజలు తమ భవిష్యత్ నిర్ణయ సూచన ఇస్తున్నారా అన్నది చర్చ. అది నిజమో కాదో ఎన్నికల నాటికి కానీ నిర్ధారణ కాదు.

భోజన హోటల్

15వ పేజీ కొరవ

నీకులకు ఎంతో సౌకర్యంగా వుంది. కాఫీ, టీ దగ్గర్నుంచీ టిఫిన్, భోజనాన్ని శుభ్రమైన వాతావరణంలో రుచికరంగా అందిస్తున్నారు నిర్వాహకులు. గతంలో నెల్లూరు ఆర్టీసి డిపోలో హోటల్‌ను, స్వీట్ స్టాల్‌ను నిర్వహించిన అనుభవంతో అందరికి అందుబాటులో వుండేలా ఈ హోటల్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

అధికార దర్పం

13వ పేజీ కొరవ

లేరు. సిఎంకు స్వాగతం పలికిన వారిలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రవిచంద్ర మాత్రమే వున్నారు. సిఎం వచ్చారన్న సమాచారం అందుకున్న మిగతా ఎమ్మెల్యేలు, మంత్రులు పోలీస్ అతిథి గృహానికి చేరుకుని ఆయన్ను కలిసారు. మొత్తం మీద ముఖ్యమంత్రి పర్యటన నెల్లూరు నగరానికే పరిమితం కావడంతో ఇతర మండలాల ప్రజలకు నిరాశే మిగిలింది. వాస్తవం మాట్లాడితే ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఖర్చు తప్ప!

చంద్రబాబు పరామర్శ

13వ పేజీ కొరవ

పోయి ఇబ్బందులు పడుతుంటే మంత్రులు, ఎమ్మెల్యేలు పత్తా లేకుండా పోయారని దుయ్యబట్టారు.

నెల్లూరు నగరంలో మన్సూర్ నగర్, ఖుద్దూస్ నగర్ ప్రాంతాల్లో మోకాలులోతు వరద నీరు వున్నా కూడా నడిచివెళ్లి బాధితులను పరామర్శించారు. అప్పటి వరకు మంత్రులు గాని, స్థానిక ఎమ్మెల్యే గాని, అధికారులు గానీ, 1వ తేదీ నగరంలో పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎవరు కూడా ఈ కాలనీల్లోకి వెళ్లకుండా రోడ్డుపై నుంచి చూసి వెళ్లారు.

అయితే చంద్రబాబు వరద నీటిలో నడుచుకుంటూ వెళ్లి ప్రజలతో మాట్లాడడం ఒక విధంగా తెలుగుదేశం పార్టీకి సానుభూతిని తెచ్చి పెట్టిందని చెప్పాలి. చంద్రబాబు నాయుడు పర్యటించిన తీరప్రాంత గ్రామాలలో ఒక్క జువ్వలదిన్నెలో మాత్రం ఇరవై కిలోలకు బదులుగా రెండు కిలోల బియ్యం పంపిణీ చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. మిగిలిన గ్రామాలలో ఎటువంటి సహాయక కార్యక్రమాలు చేపట్టక పోవడంతో విమర్శించేందుకు చంద్రబాబుకు మంచి అంశం దొరికింది. అధికార పార్టీకి చెందిన జిల్లా ఎమ్మెల్యేలు, రాష్ట్ర ముఖ్యమంత్రిపై బాబు విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ పర్యటనలో భారీ వర్షాల కారణంగా మరణించిన వారి కుటుంబ సభ్యులకు చంద్రబాబు తెలుగుదేశం పార్టీ తరపున 25వేల రూపాయలు, బట్టలు పంపిణీ చేశారు.

ఆద్యంతం జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో పాటు అల్లూరు నియోజక వర్గం తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ వీధా మస్తానరావు, వీధా రవి చంద్రలు చంద్రబాబు వెన్నంటి వుండినారు. చంద్రబాబు పర్యటనతో తెలుగుదేశం పార్టీకి కొత్త వూపు వచ్చింది. తెలుగుదేశం నాయకులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, వైటి నాయుడు, కంభం విజయరామిరెడ్డి, మాదాల జానకిరామ్, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, ఆనం వెంకట రమణారెడ్డి, రమేష్‌రెడ్డి, కిలారి వెంకటస్వామి నాయుడు, ఉక్కాల రాజేశ్వరమ్మ, నువ్వుల మంజుల తదితరులు చంద్రబాబును జిల్లా సరిహద్దు వరకు అనుసరించారు.

అధికార రాబందులు

5వ పేజీ కొరవ

మంత్రి ముంపు గ్రామాలకు రావడం వల్ల సహాయక చర్యలు ప్రక్కనపెట్టి అధికారులు మంత్రుల వెనుక తిరగాల్సి వచ్చింది. మంత్రుల పర్యటన పుణ్యమా అంటూ బాధితుల నుంచి శాపనార్థాలు పెట్టించుకోవాల్సిన పరిస్థితి అధికారులకు ఏర్పడింది.

చేదు బతుకులు

11వ పేజీ కొరవ

తమకు అనుకూలమైన విధంగా తీర్మానాలు రాసుకుని సభ్యులు చేత సంతకాలు చేయించుకుంటారు. దీంతోపాటు ప్రయివేటు యాజమాన్యం పరిధిలో నడిచే షుగర్ ఫ్యాక్టరీలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేస్తున్నాయా? లేదా అని కూడా ఈ కార్యాలయ అధికారులు పర్యవేక్షిస్తుంటారు. ప్రయివేటు షుగర్ ఫ్యాక్టరీల నుంచి మామూళ్లు తీసుకొంటూ నిబంధనలను గాలికొదిలేస్తున్నారు అధికారులు.

బలిహారం

9వ పేజీ కొరవ

నీళ్ల ప్యాకెట్లు ఇవ్వకుండానే ఇచ్చినట్లు అదనంగా వీరు సొమ్ము చేసుకొన్నారు. రేషన్ బియ్యంతో ఈ పులిహార తయారు కావడంతో పునరావాస కేంద్రాల్లోని వరద బాధితులు దీన్ని తినలేకపోయారు. కొన్నిచోట్ల వీటిని తిన్నవారికి విరోచనాల సమస్య ఎదురైంది.

పులిహార పొట్లాల దగ్గరే గోతికాడ నక్క బుద్ధిని చూపిన రెవిన్యూ యంత్రాంగం దెబ్బతిన్న ఇళ్లను గుర్తించడం బియ్యం, కిరోసిన్ పంపిణీలో ఇంకా ఎన్ని అక్రమాలు చేస్తారో చెప్పబని లేదు. క్రిందిస్థాయి రెవిన్యూ యంత్రాంగం చేసే తప్పుకు పాపం.... అనవసరంగా కలెక్టర్ నిందలు మోయాల్సి వస్తుంది.

దెబ్బతిన్న రోడ్లు

9వ పేజీ కొరవ

ముత్తుకూరు బస్టాండ్ పెద్ద మురికి మడుగులా తయారయ్యింది. రైల్వే ఫీడర్స్ రోడ్డు దుస్థితిలో వుంది. బాలాజీ నగర్, ఎన్టీఆర్ నగర్, ఎసి నగర్, నవాబుపేట, స్టోన్‌హౌస్‌పేట, రంగనాయకుల పేటల్లో రోడ్డుపై ప్రయాణం నరకాన్ని తలపింప జేస్తుంది. దెబ్బతిన్న రోడ్లపై పేరుక పోయిన చెత్తకు మురికి నీరు కలుస్తూ మహా రంధాలంగా వుంది. కార్పొరేషన్ శానిటరీ సిబ్బందికి జీతాలు సరిగ్గా ఇవ్వక పోవడం వల్ల వారికి గట్టిగా చెప్పి అధికారులు, పాలకులు చెత్త తొలగింప జేయలేక పోతున్నారు. దీంతో నగరంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. వీటిని తక్షణం తొలగించి క్లీనింగ్ చర్ల కార్యక్రమం చేపట్టలేక పోతే నెల్లూరు నగరాన్ని వ్యాధులు చుట్టు ముట్టేస్తాయి.

అధికారుల పనితీరు

9వ పేజీ కొరవ

వన శాఖకు 909.26 హెక్టార్ల మేర పంట దెబ్బతిని 4.99కోట్ల నష్టం జరిగిందన్నారు. తుఫాను, వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు బాధితులను ఆదుకొనేందుకు, సహాయక చర్యలు చేపట్టేందుకు 70కోట్ల రూపాయల మేర విడుదల చేసేందుకు జిల్లా కలెక్టర్‌కు అధికార ముందని, ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులకు ఐదుకోట్ల రూపాయలు ఈ పద్దునుంచే విడుదల చేసినట్లు చెప్పారు. జిల్లాలో పంపిణీ చేయాలనుకున్న 8,940 మెట్రిక్ టన్నుల బియ్యంలో 646 టన్నులు ఇప్పటికే పంపిణీ చేసామన్నారు. తుఫాన్, వరద సమయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో మండల స్థాయి అధికారుల వరకు బేషుగ్గా పనిచేశారని మంత్రి మెచ్చుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తుఫాన్ బాధితులను ఎక్కువ పరిహారంతో, ఆదుకొన్నామన్నారు.

మత్స్యకారులకు

7వ పేజీ కొరవ

కుటుంబాలను ఆదుకొనేందుకు ఏ మాత్రం పనిచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. కేవలం ఒక సైకిల్, నైలాన్ వల ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వృత్తిపరంగా వారు ప్రమాదాలకు గురైనపుడు, ప్రమాదవశాత్తు మరణించినప్పుడు వారి కుటుంబాలను ఆదుకొనేందుకు ఎలాంటి సహాయ సహకారాలు అందక పోవడంతో మత్స్యకారుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి.

కు.ని.సాధనాలు

7వ పేజీ కొరవ

ప్రభుత్వం సరఫరాచేసే వీటిని వైద్య సిబ్బంది ప్రైవేట్ మార్కెట్‌కు తరలించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకొంటున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం స్టోర్‌లో పనిచేసే వ్యక్తి, మరికొందరు హెల్త్ వర్కర్‌లు కలసి ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. గుంటూరు, చెన్నైలకు చెందిన దళారులు వీటిని కొని బహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

కొమ్మి

7వ పేజీ కొరవ

పాఠశాల విద్య తదితర పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా కొమ్మి వివరించారు. పథకాలు, వాటి వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను అందరికి అర్థమయ్యేరీతిలో శాంతంగా, సరళంగా ఆయన చెప్పిన తీరు అందరినీ ఆకట్టుకొంది. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందాలని, అధికారులు, పథ్యులు ఈ విషయమై అప్రమత్తంగా వుండాలని చెప్పడంతో అందరూ తలలూపారు. కుల్లూరు పంచాయితీలో కొమ్మి చేతులు మీదుగా జరగాల్సిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం రెండు రోజులు ముందుగానే స్థానిక నేతలు చేసేయడంతో సమావేశంలో అగ్గిమీద గుగ్గిలం అవుతారని భావించిన వారు కొమ్మి ఇలా గాంధిగిరి చేయడం అందరిని ఆశ్చర్యపరిచింది.

అంగన్‌వాడీ పోస్టులు

7వ పేజీ కొరవ

రావుపేటలో అర్హులైన అభ్యర్థులు తమకు కాకుండా స్థానికేతరులకు ఇవ్వారంటూ రుజువులు చూపడంతో కోర్టు ఎంపికలను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. ఈ పరిస్థితుల్లో జిల్లాలో తాజాగా మరో 340 అంగన్‌వాడి పోస్టులు భర్తీ చేయనున్నారు. అప్పుడే దళారులు రంగ ప్రవేశం చేసి పది నుంచి ఇరవై వేల రూపాయలు రేటు నిర్ణయించి పాపులు కదుపుతున్నారు. ఈసారైనా ప్రభుత్వం నాయకుల, దళారుల అక్రమాలకు పుల్‌స్టాప్ పెట్టి అర్హులైన వారిని ఎంపిక చేస్తుందో లేదో... చూడాలి?

ప్రేమకు వెల

7వ పేజీ కొరవ

పెళ్లి జరుగుతుందని ఆశించిన రాధ పోలీసులు చెప్పిన మాటలు విని ఆశ్చర్యపోయింది. రైటర్ శ్రీను, కానిస్టేబుల్ తిరుమలరెడ్డి రాధ ఇంటికి వచ్చి నువ్వు కేసు పెట్టినంత మాత్రాన ఏమీ కాదు. కోర్టు చుట్టూ తిరగాలి; దీనివల్ల నీకేమి వస్తుంది. ముప్పైవేలు అబ్బాయి నుంచి ఇప్పిస్తాం ఆ డబ్బులు తీసుకొని గమ్మునుండిపో, కేసు విత్‌డ్రా చేసుకోమని సలహా ఇచ్చారట. పోలీసులే తనకు, తన ప్రేమకు విలువ కట్టి రేటు నిర్ణయించడంతో హతాశురాలైన రాధ ఉన్నతాధికారులైనా న్యాయం చేస్తారని ఎదురుచూస్తుంది. ఎస్పీగారైనా ఈ విషయమై స్పందిస్తే బాగుంటుంది.

సినిమా సమీక్ష

11వ పేజీ కొరవ

నాభం ఈ పెళ్లికి సుతరాము ఒప్పుకోదు. అసెంబ్లీ ఎన్నికల్లో అహింసాయుత పద్ధతుల్లో భూపతి నాయుడు గెలిస్తే తన కొడుకునిచ్చి, నందిని పెళ్లి చేస్తానంటాడు. ఇది విని వెంగళరెడ్డి రెచ్చిపోతాడు. స్వయంగా రాయలసీమకు వెళ్లాక క్షేత్రస్థాయిలో సమస్యలు జడ్డికి అవగతమవుతాయి. వెంగళరెడ్డికి జ్ఞానోదయం అవుతుంది. వంశీ, నందిని జంటకు పెళ్లిచేయను జడ్డి ఒప్పుకోవడంతో శుభం కార్డు పడుతుంది.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE - SULLURUPET

O.S.No:94/2006

M/s Shriram City Union Finance Ltd rep. by its GPA Sullurupet ... Plaintiff

Vs

J.Ashok Reddy.. Defendant

To, Jaladanki Ashok Reddy, N.M.Kandriga Village, Mambattu Post, Tada (M), Nellore Dist.

Where as the above plaintiff company filed the suit for recovery of Loan amount against you. If you have got any objection, you shall appear before the above court at 10.30am on 23.11.2007 either in person or through advocate, failing which the matter will be decided exparte in your absence.

K.Dharma Prasad, B.Com., B.L.,
Advocate for Plaintiff, Sullurupet

Before the IVth Addl. Motor Accidents Claims Tribunal - Nellore.

O.P.No:635/2006

Balli Subrahmanyam... Claimant

Vs

1.T.Nagendra Prasad and another... Respondents

NOTICE

To, R1, T.Nagendra Prasad, S/o Suryanarayana owner of the private Bus hired with RTC bearing Reg.No:A.P.26-U-9632, residing at Police Colony, Nellore.

[illegible]

T.V.Kalyan Kumar, B.A., B.L.,
Advocate for the Claimant, Nellore.

Before the IVth Addl. Motor Accidents Claims Tribunal - Nellore.

O.P.No:250/2007

Lekkala Mallikarjuna ... Claimant

Vs

1.G.Narasa Reddy and another... Respondents


NOTICE

To, R1, G.Narasa Reddy, S/o Penchala Reddy Owner of the New Truck Auto, (bearing Temporary Registration No:A.P.26-E-T/R-803) and Chasis No.BF B226408, resident of Madapalli Village, Chejerla Mandal, Nellore (Dt).

[illegible]

M.Sundaraiah, B.Com., B.L.,
Advocate for the Claimant, Nellore.

నేతల తీరు మారాలి!



ఇదేం పని?

నాయకులంటే పదిమందికి ఆదర్శంగా వుండాలి. ప్రజలు నవ్వేలా, వారు మెచ్చేలా వ్యవహరించాలి. వారి కష్టనష్టాలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి. ఇవేమీ లేకుండా



దొంగలు దొంగలు ఊళ్లు పంచుకొన్నట్లు ప్రజాధనాన్ని దోచుకొంటూ, విలువైన శాసనసభ సమయాన్ని వృధా చేయడం నేతలు చేయాల్సిన పని కాదు. సభలో వుండేవారు ఆవేశానికి లోను కాకుండా సంయమనం పాటిస్తూ తమ స్థాయికి తగినట్లుగా నడుచుకోవాలి తప్ప వీధుల్లో మాదిరి వాదులాడు కోవడం అసహ్యకరంగా వుంది. ప్రజా సమస్యలు ఎన్నో పేరుకొని వున్నాయి. వాటి గురించి ఆలోచించరా? ఎంత సేపటికి ఒకరినొకరు విమర్శించు కోవడమేనా? ఇదేనా రాజకీయం అంటే?

రమేష్, నెల్లూరు.

ఉన్నతస్థాయిలో వుండాల్సిన నేతలు, రాష్ట్ర ప్రజానీకానికి, తమతోటి వారికి ఆదర్శంగా కనపడాల్సిన నాయకులు, ప్రజల హృదయాల్లో తమ సేవాతత్పరతతో చిరస్థాయిగా నిలచిపోవాల్సిన వారు తమ స్థాయికి, తమ పదవీ గౌరవానికి భంగం కలిగించేలా దిగజారి మరీ కాట్లాడుకునే పరిస్థితి వస్తే దానికి కారణం ఎవరు? ప్రజలకు సేవచేయడానికి రాజకీయాల్లోకి వచ్చామని చెప్పుకొనే వారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికి వదిలేసి ఒకరి బతుకులు ఒకరు బయట పెట్టుకోవడం, సభా వ్యవహారాలు, సాంప్రదాయాలు పట్టించుకోకుండా బజారు వ్యక్తుల్లా మాట్లాడు కోవడం చూస్తుంటే వీరా మన నేతలు అని అసహ్యం పుట్టక మానదు. ఈ పరిస్థితి ప్రస్తుతం మన రాష్ట్రంలో వుంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, తొమ్మిదేళ్లపాటు ముఖ్యమంత్రిగా వుండి, ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా వున్న చంద్రబాబు నాయుడు ఉచ్ఛనీచాలు మరచి వాదులాడుకోవడం వారి నిజ స్వరూపాన్ని తేటతెల్లం చేస్తుంది. గతంలో శాసనసభలో వైఎస్, చంద్రబాబుల మధ్య సంవాదంలో వైఎస్, బాబుపై పరుష వ్యాఖ్యలు చేశారు. కడిగేస్తా చంద్రబాబు.... నిన్నీవేళ కడిగేస్తా, అసలు నీతల్లి కడుపున నువ్వెందుకు పుట్టావా, ఈ లోకంలోకి ఎందుకు వచ్చావా అనుకునేలా చేస్తా అని వ్యాఖ్యానించడంతో పెద్ద ఎత్తున దుమారం చెలరేగడం తెలిసిందే. మొన్నటికి మొన్న తమ అగ్ర నేతలను ఆదర్శంగా తీసుకొని ,మహిళా నేతగా వున్న టిడిపి మహిళా అధ్యక్షురాలు సన్నపనేని రాజకుమారి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గంగాభవానీలు వీధిన పడి పోట్లాడు కోవడం, కేసులు పెట్టుకోవడం యావత్తు మహిళా లోకాన్నే నివ్వెర పరచేలా చేసింది. ఈ పరిస్థితుల్లో శాసనసభ సమావేశాల ప్రారంభ సందర్భంగా జరిగిన శాసన సభ వ్యవహారాల సలహా సంఘం (బిఎసి) సమావేశంలో మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబులు వాగ్వివాదానికి దిగారు. చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలపై మాట్లాడుతూ వేలు చూపించడంతో వైఎస్ వ్యంగ్యంగా మాట్లాడడం, చివరకు 'నోర్ముయ్' చంద్రబాబు నీ బతుకు నాకు చిన్నప్పటి నుంచి తెలుసంటూ నిప్పులు చెరగడంతో సమావేశానికి వచ్చిన నేతలందరూ వీరి సంభాషణకు దిగ్భ్రాంతి చెందారు. రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన ఈ అంశంపై నెల్లూరీయుల అభిప్రాయాలు దిగువనిస్తున్నాం. చదవండి.

దొందూ దొందే!

రాజకీయాల్లో వుండే నాయకుల బ్రతుకులు, వారి ఆస్తిపాస్తుల గురించి ప్రజలందరికి తెలుసు. దాని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. చంద్రబాబు నాయుడైనా,



ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డైనా తమ స్థాయిని మరచి దిగజారి మాట్లాడు కోవడం విచారకరం. ఏ నాయకుడైనా ప్రజాసమస్యలు, ప్రజల కష్టనష్టాల గురించి పోరాటం చేయాలి, వారికి తగిన న్యాయం జరిగేలా చూడడంతో తమ ప్రతిభను చూపాలి తప్ప ఒకరినొకరు తిట్టు కోవడం, వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేసుకోవడంలో కాదు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు వున్నాయి. ప్రధాన సమస్యలను పట్టించుకోకుండా సభా గౌరవానికి, నియమాలకు భంగం కలిగించేలా మాట్లాడితే ఇక చెప్పేదేముంది.

శివకుమార్, నెల్లూరు.

విలువైన సమయం వృధా!



ఆదర్శవంతమైన నేతలుండిన రాష్ట్రంలో నేటి నాయకుల వ్యవహార శైలి రాష్ట్ర పరువు ప్రతిష్టలను దిగజారుస్తుంది. శాసనసభకు పంపేది ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపి, పరిష్కారాలు వెతికేందుకు కానీ మన నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించకుండా ఒకరిపై ఒకరు విమర్శలు, గొడవలకు దిగుతున్నారు. ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రులు, మంత్రులు, తమ స్థాయిని మరచి బజారులో మాట్లాడుకునే స్థాయిలో నీ సంగతి తేలుస్తా, నోర్ముయ్, అంటూ విమర్శించు కోవడం సిగ్గుచేటు. నాయకులే అలా వ్యవహరిస్తుంటే వారి అనుచరులు, సహచరులు మరింత దిగజారి రోడ్డున పడినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. శాసనసభ సమావేశాలు జరిగే సమయంలో లక్షల రూపాయల ప్రజాధనం ఖర్చవుతుంటుంది. అంతటి విలువైన సమయాన్ని ప్రజల కోసంకాక తమ బతుకులు బయట పెట్టుకోవడానికి వాడుకోవడం బాధాకరం.

రమణ, నెల్లూరు.

సమస్యలు పట్టవా?



ఏపార్టీవారైనా ఎవరికి వారు తమ ప్రచారం కోసం ఎంతంటే అంత మాటలు అనుకొంటూ, దూషించుకొంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు తప్ప ప్రజాసమస్యలు వారికి ఏమాత్రం పట్టడం లేదు. తొమ్మిది సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు గానీ, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా వున్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గానీ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు, వారికి ఉపయోగపడే వాటి గురించి చర్చించుకోకుండా వారి వారి అవినీతిని, ఆస్తిపాస్తులను, బ్రతుకుల గురించి మాట్లాడుకోవడం వారి స్థాయికి తగిన పని కాదు. శాసనసభ సమావేశాలు జరుగుతుంటే తమ సమస్యలు ఎంత మేరకు పరిష్కారం అవుతాయో అని ప్రజలు ఎదురుచూస్తుంటారు. అలాంటి వాటిని పట్టించుకోకుండా తిట్టుకోవడం, హెచ్చరికలు చేసుకోవడం భావ్యం కాదు. ఈ పద్ధతికి ఇకనైనా స్వస్తి చెబితే మంచిది.


శివ, నెల్లూరు.

ఆర్టీసి దగ్గర మంచి భోజన హోటల్



శుచి, రుచికరమైన భోజనానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది నెల్లూరు ఆర్టీసి బస్టాండు పక్కన నూతనంగా ఏర్పాటైన శ్రీలక్ష్మి శ్రీనివాస భవన్. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నగరానికి వివిధ పనుల నిమిత్తం ఎంతో మంది వస్తుంటారు. ఆర్టీసి బస్టాండులో బస్సుదిగే ప్రయాణీకులు టిఫిన్, మంచి భోజనం కోసం మద్రాసు బస్టాండు వద్దకు గానీ, ట్రంకురోడ్డుకు గానీ, వెళ్లాల్సి వచ్చేది. బస్సుకోసం వేచి వుండేవారు, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు ఇది ఇబ్బందిగా వుండేది. ఆ ఇబ్బందులను తొలగించేలా, ఆర్టీసి బస్టాండు పక్కన సెప్టెంబర్‌లో నూతనంగా శ్రీలక్ష్మి శ్రీనివాస భవన్‌ను నెలకొల్పారు పెనల వెంకట కామేశ్వరరావు, శివ కృష్ణమోహన్‌లు. ఆర్టీసి బస్టాండు వద్ద ఈ హోటల్ ఏర్పాటవడంతో ప్రయా

కొరవ 14వ పేజీలో



సంస్కృతి

తెలుగు సినీ ప్రపంచాన్ని
తన హాస్య నటనతో ఉర్రూతలూగించిన

టి.వి.రమణారెడ్డి గారు

స్వర్గస్తులై 11.11.2007తేదికి
33 సంవత్సరాలు పూర్తవుతాయి.

వారిని సంస్మరించుకుంటూ...

కీ॥శే॥ టి.వి.రమణారెడ్డి గారు
(మరణం 11.11.1974)

కుటుంబ సభ్యులు

మల్లు రవిని మరచిన ముఖ్యమంత్రి

పెడితే నేనే పెట్టాలి. పొమ్మంటే నేనే పొమ్మనాలి తప్ప నువ్వెవరవని



పోట్లాడుకున్న అత్తా కోడళ్ళ సంవాదాన్ని తలపింప చేస్తున్నది మల్లు రవి విషయంలో ముఖ్యమంత్రి వైఖరి. కెకె స్థానంలో కొత్త పిసిసి సారధిగా మల్లు రవికి అవకాశం ఇవ్వాలని అధిష్టానం వద్ద గట్టిగా ప్రతిపాదన చేశాడు వైఎస్. మల్లు రవి తనకు ఆంతరంగిక అనుచరుడు కావడం, తెలంగాణాకు చెందిన దళిత నేత కావడం, రాష్ట్రంలోని మరే

తనతో మాట మాత్రం చెప్పకుండా, తన అనుమతి తీసుకోకుండా మల్లు రవి ఢిల్లీ నేతలను నేరుగా కలవడంతో ముఖ్యమంత్రి మనసుకు కష్టం కల్గిందట. దీంతో పిసిసి అధ్యక్ష రేసులో రవిని ప్రక్కన బెట్టి పొన్నాల లక్ష్మయ్యను తెర మీదకు తెచ్చారు.

వర్గంతోనూ సంబంధాలులేని వాడు కావడం ఆయన ప్రతిపాదనకు కారణం. ఇప్పుడు నియమితుడయ్యే పిసిసి అధ్యక్షుడే రేపటి ఎన్నికల్లో టిక్కెట్ల పంపకం నిర్వహిస్తాడు. రేపటి ఎన్నికల్లో టిక్కెట్ల పంపకం పూర్తిగా తన ఇష్టానుసారంగా జరగాలన్నది వైఎస్ అభిమతం. గెలుస్తారన్న భరోసా లేని సిట్టింగ్ ఎమ్మెల్యేలను కొందరిని కూడా పక్కన పెట్టాలని తలపోస్తున్నాడాయన. అందువల్ల పిసిసి అధ్యక్షుడిగా వుండే వాడు, తనేమి చెప్తే దాన్ని శిరసా వహించాలే తప్ప, స్వంత ఆలోచనలు చేయకూడదని ఇతర వర్గాల వత్తిడులకు లొంగ కూడదని వైఎస్ కోరుకొంటున్నారు.

కెకె రాజీనామా తర్వాత ఎఐసిసిలో చాలా మార్పులు వచ్చాయి. రాష్ట్ర పరిశీలకుడైన దిగ్విజయ్ సింగ్‌కు బదులు, వీరప్ప మొయిలీ నియమితులైనారు. ఈ మార్పులవల్ల పిసిసి అధ్యక్షుడి ఎంపిక వాయిదా పడుతూ వస్తున్నది. దానితో మల్లు రవి ఒకరిద్దరు ఎఐసిసి నేతల వద్దకు వెళ్లి తన నియామకం త్వరగా జరిపించమని కోరారట. అది తెలిసినప్పటి నుంచి వైఎస్ మనసు మారిపోయిందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్న వార్త. తనతో మాట మాత్రం చెప్పకుండా, తన అనుమతి తీసుకోకుండా మల్లు రవి ఢిల్లీ నేతలను నేరుగా కలవడం ఆయనకు మనసు కష్టం కలిగించిందట. ఇప్పుడే ఇంత దూకుడు చూపే వాడు, రేపు పిసిసి అధ్యక్షస్థానంలో కూర్చుంటే ఇంకెంతగా తన చెయ్యిదాటి పోతాడో అన్న అనుమానం కూడా కలిగిందట. దానితో మల్లు రవి పేరు పక్కన పెట్టి, ఇరిగేషన్ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను తెరమీదకు తెస్తున్నట్లు చెప్తున్నారు. మిడిమేళపు దొరను కొలవాలంటే ప్రత్యేకమైన మెళకువలు నేర్చుకోవాలని తెలుసుకోలేకపోవడం మల్లు రవి అమాయకత్వం. అయ్యో పాపం!

విహెచ్ విలాపం...

రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకుడిగా భార్గి తీసుకొని నెల కూడా గడవకముందే వీరప్ప మొయిలీ పూర్తిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి వశమై పోవడం రాష్ట్ర కాంగ్రెస్ వాదుల్లో చాలా మందికి కంటగింపుగా వుంది. సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అయితే గోడు గోడు మంటున్నాడు. వీరప్ప మొయిలీ బిసి నేతగా నాకు చాలా కాలం నుంచి తెలుసు; ప్రలోభాలకు ఆశపడని వాడని ఆయనకు పేరు. అందువల్లనే ఎంతో కష్టపడి, సోనియా గాంధీకి ఒకటికి, పది మాట్లు విన్నవించి, ఆయన్ను రాష్ట్ర పరిశీలకుడిగా నియమింప చేశాను. నా ప్రయత్నం లేకుంటే ఆయన రాష్ట్రానికి వచ్చి వుండే వాడే కాదు. కానీ ఇక్కడకు వచ్చీరాగానే వైఎస్ పలలో పూర్తిగా చిక్కుబడి పోయాడు. దిగ్విజయ్ కంటే అధికంగా ముఖ్యమంత్రికి స్తోత పాఠాలు వల్లె వేస్తున్నాడు. ఇంకొకరి మాట వినిపించుకోవడం లేదు. కనీసం నన్ను కూడా పట్టించుకోవడం లేదు. ఇదేంది బై... ఇట్లా అయ్యింది అని తనను కలిసిన వారందరి దగ్గర విలపిస్తున్నాడు విహెచ్. కెవిపి రామచంద్రరావు రాజకీయ మంత్రాంగం మహిమ అది. ఏను గంతటి వాడినైనా సరే, కెవిపి మంత్రం చదివితే పీనుగు పలె మారిపోయి, తోక వూపుకుంటూ వెనక తిరగక తప్పదు. రాజులకు రాజునని విర్రవీగే దిగ్విజయ్ సింగ్ అంతటి వాడే కెవిపి దెబ్బకు విశ్వాస పాత్రుడిగా మారిపోయాడు. ఇక వీరప్ప మొయిలీ అనగా, ఎంత? కెవిపి మహత్యం తెలుసుకోలేని బలహీనతకు చింతవలసిందే తప్ప, వీరప్ప మొయిలీ మార్పుకు వగచడం విహెచ్‌కు తగని పని.

తంబోల గేమ్ ఆపేస్తున్నాం!

నెల్లూరీయుల వినోదం కోసం ఎసిఎస్ టివి ఛానల్‌లో జమీన్‌రైతు ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న తంబోలా గేమ్‌ను అనివార్య కారణాల వల్ల ఆపేస్తున్నాం. పాఠకులు, వీక్షకులు గమనించగలరు.

- మేనేజర్, జమీన్‌రైతు

కెవిపి అమెరికా ఎందుకు వెళ్లినట్లు?

ముఖ్యమంత్రి ఆంతరంగిక సలహాదారు, ప్రాణ మిత్రుడు కెవిపి రామచంద్రరావు అమెరికా వెళ్లారు. అక్కడున్న తన కుమారుడిని పలకరించడానికి సతీ సమేతంగా వెళ్లాడు. అయితే ఆయన విమానం ఎక్కినప్పటి నుంచి ఈ ప్రయాణంపై ఎన్నో వదంతులు వ్యాప్తిలోకి వస్తున్నాయి. ముఖ్యమంత్రి మీద అలిగి వెళ్లాడని కొందరు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల సతాయింపు తట్టుకోలేక కొంత కాలం దూరంగా వుండాలనుకొన్నాడని మరి కొందరు, కాదు ముఖ్యమంత్రి అమెరికాలో పెట్టబోతున్న పెట్టుబడుల వ్యవహారాలను పరిశీలించడానికని మరికొందరు... ఇట్లా రక రకాల కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. వైఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు వారాల పాటు ఆయన్ను విడిచి, రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లడం ఇదే ప్రథమం కావడమే ఈ వూహాగానాలకు కారణం. అయితే ఇవన్నీ ఉత్తుత్తి పుకార్లు మాత్రమే, ఆయన కేవలం తన స్వంత కుటుంబ పని మీదే అమెరికా విమానం ఎక్కాడని ఆంతరంగికులు చెప్తున్నారు. వైఎస్‌కు, కెవిపికి మధ్య పొరపొచ్చాలు ఎప్పటికీ రావు. వారిద్దరిదీ విడదీయరాని జన్మ జన్మల అనుబంధం.





20 లేదా 50 లేదా టెస్ట్ క్రికెట్



టి.విల్లే గాని, టికెట్టు కొనిగాని క్రికెట్‌ను చూచేటప్పుడు టీమ్ ఇండియా అటగాళ్ళు, మన కులస్థులా, మన మతస్థుల, మన ప్రాంతీయులా? అనికాక ఐకమత్యంతో దేశభక్తిని చాటుతున్నారు, తన్మయత్వంతో చెవులు చిల్లులు పడేట్టు చరుస్తూ చప్పట్లు. ఐపట కూడా తన తమ భేధాలు మరచి అందరు ఒకటై దానిగూర్చే మువ్వట్లు. ఆట ముగిశాక, సీరీస్ సమాప్తమయ్యాక గూడా, సదా ఆ ఐక్యతను అలాగే పాటిస్తే, అదే మన భారతావనికి పదికోట్లు. సకల మత గ్రంథాలు ఘోషిస్తున్నది మంచేగాని చెడుగాదు. కనుక 'అన్యమత ప్రచారం వద్దు' అనే నినాదాన్ని వీడాలి; 'అన్ని మతాల ప్రచారం ముద్దు' అనే నాదాన్ని వాడాలి. అప్పుడే మనదేశానిగల భిన్నత్వంలో ఏకత్వమనే విరుదుకు, సార్థకత చేకూరినట్లు.

మత ప్రచార Subject ను Object చేసే వారి కొరకు వట్టం ద్వారా నివారింపోవచ్చు, మత మార్పిడనే కప్పదాట్లు. పైనుటకించినట్లు క్రికెట్ సీజన్‌లోలాగా 'AL'WAYS IN 'ALL'WAYS అందరిలో సహజీవన భావం నెలకొంటే, రేటికగా తెలిపోతాయ్, పొరుగుదేశాల రహస్యమంతనాల చోట్లు మరియు అట్టి రైరి దేశాల నుండి ఎదురవుతున్న మారణహోమ ఆటుపోట్లు. జాతీయ, సహకారిత్వసమైక్యతా వారోత్సవాన్ని పురస్కరించుకొని- దేశ ప్రగతినాకాంక్షిస్తూ -- ఇట్లు -- డా॥ పెళ్ళకూరు కె.పి. రెడ్డి. భారత్ సందార నిగమ ఏ., ఫోన్ 2329559 M.B.B.S., F.S.I., F.I.C. (USA) చర్మ మరియు వెనరి వెక్నాలజిస్ట్ ఆఫ్ ఇండియా (వాషింగ్టన్ డి.సి.) రైలు కట్ట వీధి, పొగతోట, నెల్లూరు. ఆం.ప్ర. మంగళ, బొత్తికి (ఫోటో పంపితే) ప్రత్యేక చికిత్స కలదు.





Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.